JEE- MAIN 2023లో JEE- ADVANCEDకి అర్హత సాధించిన ర్యాంకులు
18736
శ్రీచైతన్య విద్యాసంస్థలు

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 267 | విజయవాడ, ఆదివారం 30 ఏప్రిల్ 2023 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00
Vol No | Vijayawada, Sunday 30 April 2023 | Rs

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 100 లోపు ర్యాంకులు 29
శ్రీచైతన్య విద్యాసంస్థలు

Infinity Learn BY SRI CHAITANYA

Sri Chaitanya Educational Institutions INDIA

శ్రీచైతన్య విద్యాసంస్థలు

38 Years of Excellence 1986-2023

JEE-MAIN 2023 ఫలితాలు

ఒక్క తెలుగు రాష్ట్రాల నుండే ఓపెన్ కేటగిరీలో

ఆలిండియా 1st ర్యాంక్‌తో పాటు టాప్ 100లోపు

23 ర్యాంకులతో శ్రీచైతన్య రికార్డ్!

ఇన్ని ర్యాంకులు మరే ఇతర విద్యాసంస్థకూ లేనే లేవు!

300/300 MARKS

ALL INDIA OPEN CATEGORY
1 RANK
Sri Chaitanya SCHOOL STUDENT
S. VENKAT KOUNDINYA
Appl. No. 230310124339

ALL INDIA OPEN CATEGORY
10 RANK
Sri Chaitanya SCHOOL STUDENT
K. SAINADH SRIMANTH
Appl. No. 230310286801 (EWS)

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 100లోపు 29 ర్యాంకులు

RANK	Name	Appl. No.
12	DESHANK PRATAP SINGH	APPL.No. 230310167803 (DLP)
15	VAVILALA CHIDVILAS REDDY	APPL.No. 230310481885
16	BIKKINA ABHINAV CHOWDARY	APPL.No. 230310146952
20	RAGHAV GOEL	APPL.No. 230310XXXXX0
24	GUTHIKONDA ABHIRAM	APPL.No. 230310180674
26	SOHAM DAS	APPL.No. 230310332864 (DLP)
27	PALURI GNANA KOUSIK REDDY	APPL.No. 230310129610
28	RAMESH SURYA THEJA	APPL.No. 230310127660
34	MAYANK SONI	APPL.No. 230310210909 (DLP)
39	APURVA SAMOTA	APPL.No. 230310376645 (DLP)
42	N DHARMA TEJA REDDY	APPL.No. 230310542321
43	D VENKATA YUGESH	APPL.No. 230310434666
44	THOTA RITHVIK	APPL.No. 230310331093
47	NADELLA MOHITH SAI	APPL.No. 230310079263
51	A LEKHASREE	APPL.No. 230310143426
53	A KOMMAJOSYULA	APPL.No. 230310157626
63	MALPANI TUSHAR	APPL.No. 230310246220
68	M DATHA RISHYANTH	APPL.No. 230310691307
70	MIRYALA AVINASH KUMAR	APPL.No. 230310560186
74	SHAIK SAHIL CHANDA	APPL.No. 230310121837
77	D P NADHA REDDY	APPL.No. 230310072859
78	M PRANATHI SREEJA	APPL.No. 230310108777
83	A MANOJ KUMAR	APPL.No. 230310506920
86	M SREEKANTH	APPL.No. 230310176875
88	GUNDA SUSHANTH	APPL.No. 230310281475
97	P PRAMOD KUMAR REDDY	APPL.No. 230310182687
99	D LATHIK ABHINAY	APPL.No. 230310333578

ఆలిండియా ఓపెన్ కేటగిరీ 100 లోపు **29** ర్యాంకులు

ఆలిండియా ఓపెన్ కేటగిరీ 1000 లోపు **149** ర్యాంకులు

ఆలిండియా ఆల్ కేటగిరీ 100 లోపు **91** ర్యాంకులు

ఆలిండియా ఆల్ కేటగిరీ 1000 లోపు **653** ర్యాంకులు

JEE-MAIN 2023 లో JEE-ADVANCEDకి అర్హత సాధించిన ర్యాంకులు **18736**

Scan the QR code for offer on JEE Main & JEE Advanced Courses

www.srichaitanya.net | Ph: 040 660 60606

ఆ ఇద్దరూ తోడు దొంగలే

- మంత్రి జోగి రమేష్ ఆరోపణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, సినీ హీరో రజినీకాంత్ తోడు దొంగలేనని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. అందుకే బాబుపై రజినీకాంత్ పొగడ్తలు గుప్పించారని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో చక్రం తిప్పుతున్న సమయంలో ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఎందుకు ఇప్పించలేకపోయావని చంద్రబాబును ప్రశ్నించారు. ఎన్నికలు వస్తున్నాయంటే ఎన్‌టిఆర్‌కు భారతరత్న గురించి మాట్లాడుతారన్నారు. చంద్రబాబు, బాలకృష్ణ రాజకీయ వారసులని ఎన్‌టిఆర్ ఏనాడూ చెప్పలేదన్నారు. ఎన్‌టిఆర్ మరణానికి కారకులైన చంద్రబాబే మళ్లీ దండ వేస్తున్నారని విమర్శించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

యువ రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్ (బాపట్ల జిల్లా)

అప్పుల బాధ తాళలేక యువ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన బాపట్ల జిల్లా బల్లికురవ మండలంలో శనివారం చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. గుంటుపల్లి గ్రామానికి చెందిన మాదాల శ్రీనివాసరావు(40)కు ఎనిమిది ఎకరాల సొంత పొలముంది. ఇందులో వివిధ రకాల పంటలు సాగుచేసేవారు. ఇందుకోసం సుమారు రూ.30 లక్షలు అప్పు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా పంట దక్కకపోవడంతో రుణభారం అధికమైంది. అప్పులు తీరే దారిలేకపోవడంతో సొంత పొలంలోనే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఆయనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న గవర్నర్

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారిని రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం దర్శించుకున్నారు. ముందుగా గవర్నర్‌కు టిటిడి ఇఒ ఎవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు ఇస్తికఫల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. గవర్నర్ వ్యక్తిగత కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, జిల్లా ఎస్‌పి పరమేశ్వర్ రెడ్డి, సివిఎస్ఒ నరసింహకిషోర్, డిప్యూటీ ఇఒ లోకనాథం, విజిఒ బాలిరెడ్డి పాల్గొన్నారు.

2న రుణాల పంపిణీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యులకు మే 2న విజయవాడలోని సత్యనారాయణపురం గాయత్రి కన్వెన్షన్ హాలులో రుణాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు క్రెడిట్ సొసైటీ సీనియర్ బ్రాంచ్ మేనేజరు హెచ్‌ఆర్‌ఎల్ శ్రీనివాస్ గొర్తి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎపి ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలైన బ్రాహ్మణ యువతకు ప్రాజెక్టు రుణాల మంజూరుపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రుణాలతోపాటు అదనపు సమాచారం కోసం బ్రాంచి మేనేజరు సెల్ నెంబర్లు 9502709946, 9281029466 కార్యాలయ ల్యాండ్ లైన్ నెంబరు 0866-2538448ను సంప్రదించాలని తెలిపారు.

రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం

- ప్రచారభేరీ సభల్లో నేతలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా రాష్ట్రానికి కేంద్రం తీరని ద్రోహం చేసిందని సిపిఎం, సిపిఐ నాయకులు అన్నారు. బిజెపి అనుసరిస్తోన్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో శనివారం ప్రచార భేరీ నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో నిర్వహించిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ మాట్లాడుతూ..రాష్ట్రానికి కేంద్రం ఓ పక్క అన్యాయం చేస్తుంటే.. మోడీ విధానాలను సమర్ధిస్తానంటూ చంద్రబాబు చెప్పడం సిగ్గుచేటన్నారు. బిజెపి దుర్మార్గాలను ప్రశ్నించాల్సిన పవన్ కల్యాణ్ మోడీ ప్రభుత్వాన్ని పల్లెత్తు మాట అనడం లేదన్నారు. బిజెపి దుర్మార్గాన్ని రాజకీయ పార్టీలు ఖండించాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర నాయకులు సుందర్‌లాల్ మాట్లాడుతూ.. ఒకవైపు ప్రజల మధ్య మత విద్వేషాలను రాజేస్తూ.. మరోవైపు కార్పొరేట్లకు దేశ సంపదను బిజెపి దోచిపెడుతోందన్నారు. ప్రశ్నించే ప్రతిఒక్కరిని నిరంకుశంగా అణచివేస్తోందని తెలిపారు. అంతకుముందు పలాస ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి కాశీబుగ్గ సంతమైదానం వరకు ర్యాలీ చేపట్టారు.

శ్రీకాకుళం జిల్లా పలాసలో ప్రచార భేరీ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, బాపట్ల జిల్లా పంగులూరు సభలో మాట్లాడుతున్న రమాదేవి

విజయనగరం జిల్లా బొబ్బిలి, గరివిడి మండల కేంద్రంలో జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకులు, గ్యాస్ ధరలు పెరగడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 32మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయాలని చూడటం దుర్మార్గమని తెలిపారు.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై మోడీ ప్రభుత్వం దాడి చేస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మివేస్తున్నారని విమర్శించారు. మోడీని గద్దె దించితేనే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసే వారితో పని చేసేందుకు వామపక్షాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. బాపట్ల జిల్లా పంగులూరులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ.. నూతన ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తరువాత ఐదు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఈ దేశ భవిష్యత్తును, మన బిడ్డల భవిష్యత్తును కాపాడుకునేందుకు మోడీ పాలనకు చరమగీతం పాడాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ మాట్లాడుతూ.. అదానినీ ధనవంతుడిగా చేసేందుకు దేశసంపదను ఆయనకు మోడీ దోచిపెడుతున్నారని విమర్శించారు.

సర్వే ద్వారా1.45 కోట్ల కుటుంబాలకు చేరువ : వైసిపి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వేలో 1.45 కోట్ల కుటుంబాలకు వైసిపి చేరువైందని, ప్రభుత్వ పాలనపై 80 శాతం ప్రజలు సంతృప్తి చెందినట్లు తెలిసిందని వైసిపి రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, విజయవాడ సెంట్రల్, పశ్చిమ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ రాజశేఖర్, విజయవాడ తూర్పు ఇన్‌ఛార్జి దేవినేని అవినాష్ పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు ముగింపు కార్యక్రమంపై మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్ నాయకత్వంపై రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. మెగా సర్వే పారదర్శకంగా సాగిందన్నారు. సర్వే మొత్తం ఆరు లెవెల్స్‌లో జరిగిందన్నారు. కాకినాడ, ఎన్‌టిఆర్, బాపట్ల, చిత్తూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో సర్వే అద్భుతంగా సాగిందన్నారు. 22 రోజుల్లో 1.45 కోట్ల కుటుంబాలకు చేరువయ్యామని నేతలు పేర్కొన్నారు. మే 9 నుంచి జగనన్నకు చెబుదాం అనే నూతన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ఉద్ధరించడం అంటే దాడులు, దహనాలేనా?

- సిఎం జగన్‌ను ప్రశ్నించిన చంద్రబాబు
- డిజిపికి లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కుప్పంను ఉద్ధరించడం అంటే దాడులు, దహనాలేనా? అని సిఎం వైఎస్ జగన్‌ను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ట్విట్టర్‌లో శనివారం ప్రశ్నించారు. దాడులు, హింసా సంస్కృతిని పెంచి కుప్పం ప్రశాంతతకు నిప్పు పెట్టావని విమర్శించారు. ఎప్పుడూ లేని విధంగా రౌడీ మూకలు ఇళ్లమీద పడుతూ, వాహనాలు తగలబెడుతున్నాయని ఆగ్రహించారు. వైసిపి ఫ్రస్టేషన్‌కు పోలీసులు, అధికారులు ఎందుకు మద్దతుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల మనసులు గెలవాలంటే అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, దాడులు, దహనాలు కాదని అన్నారు.

కుప్పం ఘటనపై డిజిపికి చంద్రబాబు లేఖ కూడా రాశారు. స్థానిక పోలీసుల సహకారంతో వైసిపి గూండాలు దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. నిందితులను వదిలి బాధిత టిడిపి కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. పోలీసులు ఇదే తీరుతో వ్యవహరిస్తే కుప్పంలో ప్రజాస్వామ్యం పూర్తిగా బలవుతుందని అన్నారు.

ప్రభుత్వ వైఫల్యం వల్లే విద్యార్థులు ఫెయిల్

- ఎస్ఎఫ్ఐ విమర్శ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు ఫెయిలవ్వడానికి కారణం ప్రభుత్వం వైఫల్యమేనని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 292 హైస్కూల్స్ ప్లస్, 131 కెజిబివిల్లో ఇంటర్ విద్యను హడావుడిగా ప్రారంభించారని పేర్కొన్నారు. తరగతి గదులు, పుస్తకాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. కనీసం లెక్చరర్లను సైతం నియమించకుండా హైస్కూల్ టీచర్ల ద్వారా పాఠాలు చెప్పించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. 299 హైస్కూల్స్ ప్లస్‌లో 3,444 మందిలో సగానికి పైగా ఫెయిలయ్యారని, 34 కెజిబివిల్లో సున్నా ఫలితాలు రావడం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ఇప్పటికే ఇంటర్ మొదటి సంవత్సరం నుంచి రెండో సంవత్సరానికి చేరేవారిలో సుమారు 20 వేల నుంచి 30 వేల మంది విద్యార్థులు డ్రాపువుట్లు అవుతున్నారని తెలిపారు.

ప్రభుత్వం అవలంభించే విధానాల వల్ల ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరడమే నేరంగా భావిస్తారని పేర్కొన్నారు. ఫెయిలైన విద్యార్థులకు వెంటనే ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వచ్చే విద్యాసంవత్సరానికైనా లెక్చరర్ పోస్టులను భర్తీ చేసి, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు.

లంక భూముల్లో మట్టి తవ్వకాలు

- హైకోర్టు ఆదేశాలు బేఖాతర్
- తహశీల్దార్ సాక్షిగా దౌర్జన్యంగా మట్టి తరలింపు
- అడ్డుకోబోయిన పేదల అరెస్టు
- విడుదల చేయాలని పలుచోట్ల ఆందోళనలు

ప్రజాశక్తి - పశ్చిమ యంత్రాంగం

పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలంలోని చించినాడలో 30 ఏళ్లుగా ఎస్‌సి, బిసి పేదల ఆధీనంలో ఉన్న పెరుగులంక భూముల్లో మట్టి తవ్వకాలను అధికారులు శనివారం ప్రారంభించారు. తమ స్వాధీనంలో ఉన్న భూముల్లో మట్టి తవ్వొద్దని, హైకోర్టు ఆదేశాలు అమలు చేయండని వేడుకుంటూ అడ్డుకోబోయిన పేదలపైకి పోలీసులను పంపి 20 మందిని అరెస్టు చేయించారు. పెరుగులంక భూములను ఆ ప్రాంత దళిత, బిసి పేదలు సుమారు 30 ఏళ్లుగా అనుభవిస్తున్నారు. గత కొంతకాలం నుంచి ఆ భూముల్లో మట్టిని తవ్వి తరలించాలని అధికార యంత్రాంగం ప్రయత్నాలు చేస్తోంది. దీంతో తమ పొట్టకొట్టొద్దని ఆ ప్రాంత ప్రజలు, లబ్ధిదారులు సిపిఎం ఆధ్వర్యాన అధికారులకు వినతిపత్రాలు అందించారు. వివిధ రూపాల్లో ఆందోళనలు సైతం చేశారు. అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు స్టే ఇచ్చింది. కోర్టు ఆదేశాలను బేఖాతర్ చేస్తూ శనివారం పెద్దసంఖ్యలో పోలీసు బలగాలను మొహరించి తహశీల్దార్ నరసింహారావు ఆధ్వర్యాన అధికారులు భూముల్లోకి ప్రవేశించారు. ఇక్కడ మట్టి తవ్వకూడదని, దీనిపై హైకోర్టు స్టే ఉందని సాగుదారులు చెప్పినా అధికారులు పట్టించుకోలేదు. దీనికి సంబంధించిన పెట్టిన బోర్డును సైతం తొలగించారు. పేదలను, నేతలను బలవంతంగా పక్కకు లాగేసి భూముల్లో మట్టి తవ్వకం ప్రారంభించారు. ఈ క్రమంలో సుమారు 20 మంది లబ్ధిదారులను, నేతలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి తణుకు రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అక్కడ స్టేషన్‌లో బాధితులను సిపిఎం నేతలు పరామర్శించారు.

మట్టిని తవ్వొద్దని అడ్డుకున్న పేదలను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని ఆందోళనలు

లంక భూముల్లో మట్టి తవ్వకాలను అడ్డుకునే ప్రయత్నం చేసిన పేదల అరెస్టును ఖండిస్తూ, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం చించినాడతోపాటు నరసాపురంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి మాట్లాడుతూ అక్రమ అరెస్టులను, మట్టి తవ్వకాలను ఖండించారు. గోదావరికి ఆనుకుని పెరుగులంకలో అనేక వందల ఎకరాల భూమి ఉన్నప్పటికీ కక్షపూరితంగా చించినాడలో పేదల స్వాధీనంలో ఉన్న భూమిలో మట్టి తవ్వకం దుర్మార్గమన్నారు.

'ఉపాధి హామీ' రక్షణకు ఉద్యమం

- మే 5 నుండి 17 వరకు కలెక్టరేట్ల ముట్టడి
- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - తుగ్గలి/పత్తికొండ

గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వ కుట్రలు చేస్తోందని, పోరాటాల ద్వారా కాపాడుకుందామని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు అన్నారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం మే ఐదు నుండి 17 వరకు జరిగే రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముట్టడిలో కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం రాంపల్లి గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనులు ఆయన పరిశీలించారు. ఉపాధి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు కుట్ర చేస్తోందని విమర్శించారు. ఇప్పటికే బడ్జెట్లో కోతలు, పని నిర్వీర్యానికి వివిధ నిబంధనలు పెట్టి కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని తెలిపారు. ఈ విషయాలను ఉపాధి కార్మికులంతా గమనించాలని కోరారు.

ఉపాధి హామీ కార్మికులతో మాట్లాడుతున్న వి.వెంకటేశ్వర్లు

వేసవి అలవెన్స్, రవాణా అలవెన్సు, మంచినీటి అలవెన్సు రద్దు చేసిందని తెలిపారు. పోరాడి సాధించుకున్న హక్కులపైనా బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోందని, ఈ దాడికి వ్యతిరేకంగా ఇప్పటికే అఖిల భారత స్థాయిలో తీవ్ర ఉద్యమం జరుగుతోందన్నారు. అనంతరం పత్తికొండ పట్టణంలోని ఈశ్వర్ రెడ్డి భవన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు బాలకృష్ణ, పెద్దహల్తి సురేంద్ర, మాజీ నాయకులు రంగారెడ్డి, సంఘం శ్రీరాములు, నరసింహులు, శ్రీనివాసులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ అరాచకపాలనకు ముగింపు పలకాలి

- టిడిపి నేతల విమర్శ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఎం జగన్ అరాచకపాలనకు ముగింపు పలకాలని టిడిపి నేతలు పేర్కొన్నారు. నేరాలు, అవినీతే జగన్‌కు అలవాటని, అవి తప్ప ఏం తెలుసని ప్రశ్నించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో ఆ పార్టీ నాయకులు శనివారం మీడియాతో మాట్లాడారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. 'జగనన్నే మా నమ్మకం' అనే స్టిక్కర్లను జగన్ చెల్లెళ్లు షర్మిల, సునీత ఇంటిగోడలపై అతికించుకోవాలన్నారు. అప్పుడు ఆయన్ను నమ్మాలో లేదో ప్రజలు ఆలోచిస్తారని చెప్పారు. ఎన్‌టిఆర్ శత జయంత్యుత్సవాలు ముగిసే సమయానికి జగన్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని విమర్శించారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ కుంభకోణాలతో నాలుగేళ్లలో రూ.1.27 లక్షల కోట్లు కొట్టేసిన ఆర్థిక ఉగ్రవాది జగన్ అని కాల్వ శ్రీనివాసులు విమర్శించారు. విచ్చలవిడిగా ప్రజాధనం దోచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న జగన్‌కు ఒక్క క్షణం కూడా సిఎం కుర్చీలో కూర్చునే అర్హత లేదన్నారు. నేరాలు, అవినీతి చేసేవారికి జగన్ పెద్ద కేస్ స్టడీ అని నిమ్మల రామానాయుడు విమర్శించారు. జగన్ తనను కాపాడుకోవడానికి చనిపోయిన సొంత బాబాయి వ్యక్తిత్వాన్ని కూడా మంటగలిపేందుకు వెనుకారని పేర్కొన్నారు. దళితుల సంక్షేమానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడం తప్ప ఖర్చు చేయలేదని డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. రూ.33 వేలకోట్ల ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధుల్ని దారి మళ్లించారని విమర్శించారు. దళితులే జగన్ పతనానికి నాంది పలకబోతున్నారని చెప్పారు. నాలుగేళ్లపాలనలో ఒక్క ఎకరాకైనా జగన్ నీళ్లిచ్చారా? అనిదేవినేని ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. కృష్ణా, గోదావరి, వంశధార, నాగావళి నదులపై రాష్ట్రానికి ఉన్న నీటి హక్కుల్ని పొరుగు రాష్ట్రాలకు ధారాధత్తం చేశారని విమర్శించారు. సమావేశంలో వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, పార్టీ ఎస్‌సిసెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వర్లు

సమస్యలు పరిష్కరించాల్సిందే

- కలెక్టరేట్ల వద్ద గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి- యంత్రాంగం

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు శనివారం రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ధర్నా చేశారు. ఎపి జెఎసి అమరావతి మలివిడత ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నాలో ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరిగా లేదన్నారు. ఈ నెల 27న జరిగిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం అనధికారిక సమావేశమని తెలిపారు. అందులో కేవలం మాటల హామీలే తప్ప, ఎలాంటి లిఖిత పూర్వక ఉత్తర్వులూ ఇవ్వలేదన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు మొదటి విడతలో కోల్పోయిన తొమ్మిది నెలల కాలానికి, రెండో విడత గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు కోల్పోయిన ఐదు నెలల కాలానికి ఆర్థిక, ఆర్థికేతర అంశాలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎపి ఎన్‌జిఒ జెఎసి వారి అనుబంధ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, సిఐటియు రాష్ట్ర నాయకత్వం, వారి అనుబంధ సంఘాలు, ఎఐటియుసి రాష్ట్ర నాయకత్వం, వారి అనుబంధ సంఘాలు సంపూర్ణ మద్దతుతో ఆదివారం ఉదయం పది గంటలకు మళ్లీ ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర సెక్రటేరియట్ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. మూడో దశ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే మరోసారి 'చలో విజయవాడ' కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, విఆర్ఒ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోన ఆంజనేయకుమార్, ప్రధాన కార్యదర్శి ఎ.సాంబశివరావు, క్లాస్-4 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మల్లేశ్వరరావు పాల్గొన్నారు. విజయనగరం, అనకాపల్లి, రాజమహేంద్రవరం, ఏలూరు, గుంటూరు, కడప, అన్నమయ్య కలెక్టరేట్ల వద్ద, శ్రీకాకుళంలో అంబేద్కర్ కూడలిలో, కర్నూలులో ధర్నా చౌక్‌లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ధర్నా చేశారు.

నేటితో ముగియనున్న పాలిసెట్ దరఖాస్తు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాలిసెట్-2023 దరఖాస్తు గడువు ఆదివారంతో ముగియనుంది. సాయంత్రం 5 గంటల వరకు polycet.ap.nic.in వెబ్‌సైట్ ద్వారా, అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో కూడా దరఖాస్తు స్వీకరణ కేంద్రాలు పనిచేయనున్నాయి. మే 10న ఈ పరీక్ష జరగనుంది. దరఖాస్తు గడువు పొడిగింపు ఉండబోదని సాంకేతిక విద్యాశాఖ కమిషనరు సిహెచ్ నాగరాణి తెలిపారు.

IN THE COURT OF THE XVI ADDL., DISTRICT JUDGE AT NANDIGAMA.
EP No.: 531/2020
In
AC No. 03/2015
Between:
M/s. Shriram City Union Finance Ltd., ... DHR
Vs
Ch. Jaya Ram and others ..JDR's
JDR-1: Ch. Jayaram, # 4-326/1, Chillakallu, Jaggaiahpet, Krishna Dist.
JDR-2: Ch. Naga Malleswari, W/o. Jaya Ram, # 4-326/1, Chillakallu, Jaggaiahpet, Krishna Dist.
పై నెంబరు E.P.లో JDR1 & 2 ల Order 21 Rule 54 Notice పేపరు ద్వారా నోటీసులు జారీ చేయవలసిందిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది.02.05.2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు JDR1 & 2 కి స్వయంగా గానీ, అడ్వకేటు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీపై పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
టి.వి.వి. సంగమేశ్వర్ శర్మ,
నందిగామ DHR తరపు అడ్వకేటు
28.04.2023 నందిగామ

IN THE COURT OF THE XVI ADDL., DISTRICT JUDGE AT NANDIGAMA.
EP No.: 63/2020
In
AC No. 550/2018
Between:
M/s. Shriram City Union Finance Ltd., ... DHR
And
Bhonavathu Raju Nayak and Others ..JDR's
JDR: Bhonavathu Raju Nayak, S/o. Pula Dhand, # 7-127, Dharavarapadu, Jaggaiahpet, Krishna Dist
పై నెంబరు E.P.లో JDR1 నకు Order 21 Rule 54 Notice పేపరు ద్వారా నోటీసులు జారీ చేయవలసిందిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది.02.05.2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు JDR's కి స్వయంగా గానీ, అడ్వకేటు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
టి.వి.వి. సంగమేశ్వర్ శర్మ,
నందిగామ DHR తరపు అడ్వకేటు
28.04.2023 నందిగామ

IN THE COURT OF THE XVI ADDL., DISTRICT JUDGE AT NANDIGAMA.
EP No.: 151/2022
In
AC No. 425/2020
Between:
M/s. Shriram City Union Finance Ltd., ... DHR
And
Bagam Sridhar and others ..JDR's
To,
JDR: Bagam Sridhar, S/o. Sivalingam, # 58-4-4, Patamata, Vijdyawada.
పై నెంబరు E.P.లో JDR1 నకు Order 21 Rule 54 Notice పేపరు ద్వారా నోటీసులు జారీ చేయవలసిందిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది.03.05.2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు JDR's కి స్వయంగా గానీ, అడ్వకేటు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
టి.వి.వి. సంగమేశ్వర్ శర్మ,
నందిగామ DHR తరపు అడ్వకేటు
28.04.2023 నందిగామ

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE
M.V.C. No.132/2022
BETWEEN: LIPIKA BEJ & Two others ... **Petitioners**
AND: PITTU NARASIMHA RAO & another ... **Respondent**
NOTICE TO THE RESPONDENT No.1
Mr. PITTU NARASIMHA RAO, S/o Sesha Rao, R/at # 3-72, Chinna Nadupuri, Krishna District, Andhra Pradesh-521366. (owner of the Lorry bearing Reg. No.AP16-TB-6979)
WHEREAS, the above named petitioners have filed the claim petition claiming of Rs.1,00,000.00/- Rupees One Crore only) on the account for the death of husband of Petitioner No.1, and children of 2 and 3 petitioners in a road traffic accident at about 8:30 PM when they were proceeding Bangalore -Kolar NH-75 Road when they reached near Opposite to Commercial Tax Office, Bidarahalli. Offending by your vehicle No.AP16-TB6979, the owner of respondent No.1 is hereby direct to appear before this Hon'ble Tribunal (SCCH-19) Mayohall, Bangalore City, in person or through the pleader on **30-05-2023** at 11.00 AM, failing which the matter will be heard to Ex-Parte and case will be disposed off in accordance with law.
Given under my hand and seal of this court on this 21-04-2023.
By order of the Court, Sheristedar, Court of Small Causes, Mayo Hall Unit, Bengaluru.
Advocate for Petitioner:
Lokanath Reddy,
No.64, 4th Cross, Indiranagar, Bangalore-560038.

[illegible]

బహిరంగ ప్రకటన
బ్రాంచి ఆఫీసు బదిలీ
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ రిజిష్టర్డు కార్యాలయము, ముంబయి - పూణే రోడ్డు, అకుర్డీ, పూణె - 411035 మరియు కార్పొరేటు కార్యాలయము 4వ అంతస్తు, బజాజ్ ఫిన్ సెర్వ్, విమాన్ నగర్, పూణె - అహ్మద్‌నగర్ రోడ్డు, పూణే, మహారాష్ట్ర-411014 వారు ఇందుమూలముగా తమ ఖాతాదారులకు మరియు సంబంధించిన వారికి తెలియజేయునది ఏమనగా తమ కార్యాలయం **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.5-25-92, ప్రసాద్ నిలయం, 2వ అంతస్తు, 3/7 లేన్, బ్రాడీపేట, గుంటూరు-522002 వారు తేది.05.05.2023** నుండి సదరు కార్యాలయంలో జరిగే గోల్డ్ లోన్ సేవలను మూసివేసి మా నూతన బ్రాంచి చిరునామా **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 6-9-22, 23, 9వ లేన్, అరుండాల్‌పేట, గుంటూరు-522002** సేవలు అందుబాటులో ఉంటాయి. గోల్డ్ లోన్ సంబంధిత సేవలు & సందేహాల కొరకు మా బ్రాంచి ఖాతాదారులందరూ మరియు సంబంధించినవారు మార్పు గమనించి మా నూతన గోల్డ్ లోన్ కార్యాలయం **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 6-9-22, 23, 9వ లేన్, అరుండాల్‌పేట, గుంటూరు-522002** వద్ద ఇప్పటి నుండి సంప్రదించవలెను.
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
4 వ అంతస్తు, బజాజ్ ఫిన్ సెర్వ్ కార్పొరేట్ ఆఫీస్, పూణె - అహ్మద్ నగర్ రోడ్, విమాన్ నగర్, పూణె, మహారాష్ట్ర 411 014, ఫోన్ : 020-71505050
ప్రదేశం : గుంటూరు తేది : 29.04.2023

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 267 | విజయవాడ, ఆదివారం 30 ఏప్రిల్ 2023 | 8 + 8 పేజీలు + స్నేహ వెల : 7.00

Vol No | Vijayawada, Sunday 30 April 2023 | Rs

బైజూస్‌పై ఇడి దాడులు

- రవీంద్రన్ నివాసం, ఆఫీసుల్లో సోదాలు

• లోపలి పేజీలో.. •

మళ్లీ 'అదానీ' హంగామా!

- డేటా సెంటర్‌కు 3న సిఎం జగన్ శంకుస్థాపన
- హాజరు కానున్న గౌతమ్ అదానీ

• లోపలి పేజీలో.. •

జెఇఇ మెయిన్స్‌లో తెలుగు తేజాలు

- వంద పర్సంటైల్ సాధించిన 43మంది అభ్యర్థులు
- టాప్ టెన్‌లో సగం తెలుగు విద్యార్థులే

న్యూఢిల్లీ : ఈ ఏడాది జెఇఇ మెయిన్స్ పరీక్షా ఫలితాలను శనివారం ప్రకటించారు. ఈ ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. 43మంది అభ్యర్థులు 300కి 300 మార్కులు సాధించి వంద పర్సంటైల్‌ను సాధించారని ఈ పరీక్షను నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) ప్రకటించింది. 2023 సంవత్సరానికి నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ) మెయిన్ రెండవ సెషన్ ఫలితాలను శనివారం వెల్లడించారు. ఇంజనీరింగ్ కాలేజీల్లో, నిట్‌లు, ఐఐటిల్లో ప్రవేశాలకు జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్ష ఇది. ఐఐటి జెఇఇ అభ్యర్థులకు ఇదొక స్క్రీనింగ్ పరీక్ష వంటిది. కేవలం పేపర్ వన్ (బిఇ, బిటెక్) ఫలితాలు మాత్రమే శనివారం ప్రకటించారు. ఇంకా బి ఆర్క్, బి ప్లానింగ్ ఫలితాలు రావాల్సి వుంది.

తెలంగాణాకు చెందిన సింగరాజు వెంకట్ కౌండిన్య అత్యధిక మార్కులు సాధించాడు. ఆ తర్వాత స్థానంలో ఆంధ్రప్రదేశ్‌కి చెందిన కాళ్లకూరి సాయినాథ్ శ్రీమంత్, రాజస్థాన్‌కి చెందిన ఇషాన్ ఖండేల్‌వాల్, ఉత్తరప్రదేశ్‌కి చెందిన దేశాంక్ ప్రతాప్ సింగ్, నిపున్ గోయల్ వున్నారు. వంద పర్సంటైల్ సాధించిన 43మందిలో వీరున్నారు. ఇక ఆడపిల్లల్లో కర్ణాటకకు చెందిన రిధి కమలేష్ కుమార్ మహేశ్వరి వంద పర్సంటైల్ మార్కులతో టాప్‌లో నిలిచింది. జెఇఇ మెయిన్స్‌లో వంద పర్సంటైల్ సాధించిన ఏకైక మహిళా అభ్యర్థిగా ఆమె నిలిచారు.

టాప్ 10 వీరే

1. సింగరాజు వెంకట్ కౌండిన్య (తెలంగాణా)
2. కాళ్లకూరి సాయినాధన్ శ్రీమంత్ (ఆంధ్రప్రదేశ్)
3. ఇషాన్ ఖండేల్‌వాల్ (రాజస్థాన్)
4. దేశాంక్ ప్రతాప్ సింగ్ (యుపి)
5. నిపున్ గోయల్ (యుపి)
6. అల్లం సంజయ్ (తెలంగాణా)
7. వావిలాల చిద్విలాస్ రెడ్డి (తెలంగాణా)
8. బిక్కిన అభినవ్ చౌదరి (తెలంగాణా)
9. సుతార్ హర్‌శూల్ సంజయ్‌భాయ్ (గుజరాత్)
10. అభినీత్ మాజేటీ (తెలంగాణా)

బాంబే ఐఐటిలో చేరతా ..

జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు రావడం చాలా ఆనందంగా ఉంది. అధ్యాపకుల కృషి, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయాన్ని సాధించాను. జెఇఇ అడ్వాన్స్‌డ్‌లోనూ మంచి ర్యాంకు వస్తుందన్న నమ్మకం ఉంది. బాంబే ఐఐటిలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సిఎస్ఇ)లో చేరతాను.'

-జెఇఇ మెయిన్ టాపర్ సింగరాజు వెంకట కౌండిన్య

రోబోటిక్ సైన్స్‌లో రాణిస్తా ..

ఐఐటి ముంబైలో రోబోటిక్స్ సైన్స్ విభాగంలో పరిశోధన చేయాలని నా కోరిక. అధ్యాపకుల బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇంతటి విజయం సాధ్యమైంది. ఏడో తరగతి వరకు అమలాపురంలో చైతన్య పాఠశాల, ఆ తర్వాత 10 వరకు రాజమహేంద్రవరంలో చైతన్య, విజయవాడ చైతన్య కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాను.

- కాళ్లకూరి శ్రీమంత్, అమలాపురం, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

కరెంట్ కట్... వాటర్ బంద్

- ఇదో రకం కక్ష సాధింపు
- ప్రియాంక, కేజ్రీవాల్, ఏచూరి మద్దతు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని కోరుతూ వారం రోజులుగా ఆందోళన చేస్తున్న రెజ్లర్లపై కేంద్రం కక్ష సాధింపు చర్యలకు దిగింది. ఆందోళనా స్థలికి వాటర్, కరెంట్ సప్లై నిలిపేసింది. ఇటువంటి వాటికి తాము బెదిరేది లేదని రెజ్లర్లు స్పష్టం చేశారు. వారి పోరాటానికి రోజు రోజుకీ మద్దతు పెరుగుతోంది. రాజకీయ నేతల నుంచి క్రీడాకారులు, సినీ ప్రముఖులు, మహిళా సంఘాల నేతలు వచ్చి వారికి సంఘీభావం ప్రకటిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం జంతర్ మంతర్‌ను సందర్శించి వారికి మద్దతు ప్రకటించారు. వీరే గాక కబడ్డీ టీమ్ కెప్టెన్ దీపక్ నివాస్ హుడా, బాక్సర్ వీజేంద్ర సింగ్, ప్రపంచ ఛాంపియన్ రవి కుమార్ దహియా, క్రీడాకారిణి, రాజస్థాన్ స్పోర్ట్స్ కౌన్సిల్ అధ్యక్షురాలు కృష్ణ పునియా, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు సుభాషిణీ అలీ, ఐద్వా నేత జగ్మతి సంఘ్వాన్, పద్మ శ్రీ, అర్జున్ అవార్డు గ్రహీత వీరేంద్ర సింగ్, ఫుట్‌బాల్ మాజీ కెప్టెన్ బైచుంగ్ భూటియా, మాజీ క్రికెటర్లు కపిల్ దేవ్, ఇర్ఫన్ పఠాన్, వీరేంద్ర సెహ్వాగ్, హర్భజన్ సింగ్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ, బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన్ నిఖత్ జరీన్, మహిళా హాకీ క్రీడాకారిణి రాణి రాంపాల్, రెజ్లర్ గీతా ఫోగట్, టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా, ఒలింపిక్ విజేత, షుటర్ అభినవ్ బింద్రా, ఒలింపిక్ విజేత నీరాజ్ చోప్రా, సినీ నటుడు సోనూసూద్, సినీ నటి స్వరా భాస్కర్ తదితరులు ఉన్నారు.

బ్రిజ్ భూషణ్‌పై ఉన్న 38 కేసుల చిట్టా వెల్లడి

బ్రిజ్ భూషన్‌పై ఉన్న 38 కేసుల చిట్టాను రెజ్లర్ల జంతర్ మంతర్ వద్ద ప్రదర్శించారు. ఇప్పటి వరకు ఆయనపై నమోదయిన కేసులు, వాటికి సంబంధించిన

మిగతా 5లో

'ప్రచారభేరి'పై నిర్బంధం

- అనుమతి లేదంటూ సిపిఎం, సిపిఐ నాయకుల అరెస్టు
- పోలీసుల వలయాన్ని ఛేదించి బహిరంగ సభ నిర్వహణ

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం-దేశాన్ని కాపాడుకుందాం పేరుతో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన కడపలో శనివారం చేపట్టిన ప్రచారభేరిపై పోలీసులు నిర్బంధం ప్రయోగించారు. నాయకులను బలవంతంగా అరెస్టు చేశారు. రాజకీయ ప్రచారభేరి ముగింపు సందర్భంగా కడపలోని ఐటిఐ వద్ద సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన బహిరంగ సభ నిర్వహించ తలపెట్టాయి. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి భారీగా చేరుకొని సభకు అనుమతి లేదంటూ అడ్డుకున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఉమామహేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఓబులేసులను అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు. ఆ పార్టీల జిల్లా, నగర నాయకత్వం పోలీసుల ప్రయత్నాలను అడ్డుకుంది. ఈ సందర్భంగా పోలీసులకు, నాయకులకు మధ్య వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకుంది. సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, మహబూబ్ తార, సిపిఐ నాయకులు సుబ్రమణ్యం, మైనుద్దీన్‌లతోపాటు మరి కొంతమంది నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. పోలీసుల వలయాన్ని ఛేదించి గాంధీ విగ్రం వద్దకు రాష్ట్ర నాయకులు, సిపిఎం, సిపిఐ నాయకులు చేరుకున్నారు. అక్కడ జరిగిన బహిరంగ సభలో వి ఉమామహేశ్వరరావు, జి.ఓబులేసు మాట్లాడుతూ ధరలను పెంచుతున్న, అదానీ, అంబాని లాంటి కార్పొరేటర్లకు దేశ సంపదను దోచిపెడుతున్న, ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తోన్న, ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తోన్న మోడీని గద్దె దింపాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు కలిసి రావాలని కోరారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు చేయకుండా కేంద్ర

మిగతా 5లో

ఉమామహేశ్వరరావును అరెస్టు చేస్తున్న పోలీసులు

సిపిఎం రాష్ట్ర కమిటీ ఖండన

• లోపలి పేజీలో.. •

ఎలా ముందుకెళదాం!

- చంద్రబాబు, పవన్ చర్చలు
- త్వరలోనే పొత్తులపై మళ్లీ భేటీ
- పాదయాత్రలో లోకేష్‌ను కలవనున్న పవన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మోడీ విజన్‌ను తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పొగడడం, ఆ తర్వాత రెండు రోజుల్లోనే బాబు విజన్ భేష్ అని రజినీకాంత్ కితాబిచ్చారు. మర్నాడే తెలుగుదేశం, జనసేన నేతలిరువురూ శనివారం హైదరాబాద్ వేదికగా భేటీ అయ్యారు. ఈ భేటీలో పొత్తులపై చర్చించకపోయినా ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీవల పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్లి బిజెపి కీలక నాయకులను కలిసి రావడం, చంద్రబాబు కూడా మోడీని సమర్థిస్తున్నట్లు ప్రకటించడం, తెలుగుదేశం, జనసేన, బిజెపి మధ్య బంధం బలపడుతుందనడానికి సంకేతమని రాజకీయ పరిశీలకులు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. శనివారం ఉదయం హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై వీరిరువురూ దాదాపు గంటకుపైగా ఏకాంతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ఐక్యంగా ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై మాట్లాడారని తెలిసింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వబోమని పదే పదే పవన్‌కల్యాణ్ ప్రకటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చంద్రబాబుతో భేటీ అవడం ఇటీవల కాలంలో ఇది మూడోసారి. గతంలో విశాఖలో పవన్ కల్యాణ్‌ను పోలీసులు అడ్డుకున్న సమయంలో విజయవాడ నోవాటెల్ హోటల్‌లో ఉన్న పవన్‌కల్యాణ్‌ను చంద్రబాబు కలిశారు. కుప్పం వ్యవహారంలో పవన్ వెళ్లి చంద్రబాబును కలిసి సంఘీభావం ప్రకటించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. రాష్ట్రంలో వైసిపికి వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో కలిసి పనిచేయాలా లేదా చేస్తే ఎలా చేయాలి, కార్యాచరణ ఏమిటి అనే అంశాలపై శనివారం నాటి సమావేశంలో ప్రధానంగా చర్చించారు. దీంతోపాటు లోకేష్ పాదయాత్రపైనా పవన్ ఆరా తీశారు. త్వరలోనే తాను కూడా లోకేష్‌కు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొంటానని చంద్రబాబుతో పవన్ పేర్కొన్నట్లు సమాచారం. అలాగే మార్గదర్శి కేసుల వ్యవహారం, సిఐడి నోటీసులు తదితర అంశాలు కూడా ఇరువురి భేటీలో ప్రస్తావనకు వచ్చాయని తెలిసింది. ఈ అంశాలపై ఉమ్మడి కార్యాచరణ నిర్ణయించేందుకు త్వరలోనే జనసేన, టిడిపి నాయకులు చర్చలు జరపనున్నట్లు తెలిసింది.

చంద్రబాబుతో భేటీ అయిన పవన్ కల్యాణ్

అదానిపై విచారణకు మరో ఆరు నెలలు

- సుప్రీంను గడువు కోరిన సెబీ

న్యూఢిల్లీ : అదాని గ్రూపు ఆర్థిక అవకతవకలకు పాల్పడిందన్న ఆరోపణలపై విచారణ పూర్తి చేయడానికి మరో ఆరు నెలల సమయం పడుతుందని మార్కెట్ రెగ్యులేటరీ సెబీ తెలిపింది. ఈ విషయమై సుప్రీంకోర్టుకు వివరణ ఇచ్చింది. ఆర్థిక అవకతవకలు, కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకోవడం తదితర వాటిపై అదానిపై వచ్చిన ఆరోపణలపై రెండు నెలల్లోగా విచారణ జరపాలని అత్యున్నత న్యాయస్థానం మార్చి 2న సెబీని ఆదేశించింది. అమెరికన్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బకు అదాని షేర్ల విలువ 140 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.11 లక్షల కోట్లు) పైగా తుడుచుకు పెట్టుకుపోయింది. దీంతో ఇన్వెస్టర్లు లక్షల కోట్లు నష్టపోయారు. ఈ అంశంలో భారతీయ పెట్టుబడిదారుల రక్షణను పరిశీలించడానికి ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేసి, ఈ విషయాన్ని రెండు నెలల్లోగా దర్యాప్తు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ విచారణను పూర్తి చేయడానికి మరో ఆరు నెలల పొడిగింపును కోరుతూ సెబీ తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

బాబోయ్ టెండర్లు వేయలేం!

- భయపడుతున్న కాంట్రాక్టర్లు
- నిధుల లేమే ప్రధాన కారణం
- ఇప్పటికే బిల్లులపై పెద్ద ఎత్తున కోర్టు కేసులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నిధుల లేమితో టెండర్ల ప్రక్రియ ఆలస్యంగా సాగుతోంది. నిధులు కొరతతో బిల్లులు జాప్యం జరగడం, వడ్డీలు కట్టలేక మధ్యస్థ కాంట్రాక్టర్లు అప్పుల పాలవడంతో పనులు కూడా ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ముఖ్యంగా పంచాయతీరాజ్, పట్టణాభివృద్ధి, జలవనరులు, గ్రామీణ తాగునీటి పారుదల, ఆర్అండ్‌బిల్లో పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రస్తుతం విద్యుత్‌శాఖలో మాత్రమే అరకొర కాంట్రాక్టులు నడుస్తున్నాయి. రోడ్ల పనులు కూడా ఒకరిద్దరు కాంట్రాక్టర్లకు మాత్రమే వెళు తున్నాయి. ఉపాధి హామీ పనులు చేసిన వారికీ డబ్బులు ఇవ్వడం లేదు. ఇటీవల పంచాయతీరాజ్‌కు వచ్చిన కాంట్రాక్టర్లు వారికి అనుకూలమైన వారికి బిల్లులు ఇచ్చేస్తున్నారని, మిగిలిన వారికి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు పూర్తి చేసిన వారికి వరుస పద్ధతిలో బిల్లులు చెల్లించాల్సి ఉంది. అయితే పంచాయతీరాజ్‌లో అటువంటి పద్ధతికి ఎప్పుడో మంగళం పాడారు. కావాలనుకున్న కొద్దిమందికి మాత్రమే బిల్లులు ఇస్తున్నారని, ఇష్టంలేక పోతే బిల్లులు సిఎఫ్ఎంఎస్‌లోనే ఆగిపోయాయయని అడ్డం పెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. వేర్వేరు బిల్లులకు సంబంధించి పంచాయతీరాజ్‌శాఖపై 1300 వరకూ కేసులు నమోదయ్యాయని తెలిసింది. ఒకరిద్దరు కాంట్రాక్టర్లు అప్పులపాలై ఆత్మహత్యలు కూడా చేసుకున్నట్లు తెలిసింది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వేర్వేరు తాగునీటి పథకాల్లోనూ కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకపోడంతో వారూ టెండర్లు దాఖలు చేయడం లేదు. కొన్నిచోట్ల పనులు కూడా నిలిపేసి వెళ్లిపోతున్నారు. అప్పుల పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్లోనూ వేర్వేరు కార్పొరేషన్లతో కలిపి 1100 కేసుల వరకూ ఉన్నట్లు తెలిసింది. వీటిల్లో సింహభాగం బిల్లులకు సంబంధించినవే. దీంతో ఆయా కార్పొరేషన్లలో న్యాయ విభాగ సిబ్బంది తలపట్టుకు కూర్చుంటున్నారు. నిరంతరం కోర్టుల చుట్టూ తిరగలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు అన్ని కార్పొరేషన్లలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఆర్అండ్‌బిలో కడపకు చెందిన ఒక కాంట్రాక్టరు మాత్రమే పనులు చేస్తున్నారు. విజయవాడలో మున్సిపల్ కార్పొరేషన్ రోడ్లు కూడా కడప కాంట్రాక్టరే వేస్తున్నారు. అతనికి ఒక్కడికే బిల్లులు వెడుతున్నాయని, మిగిలిన వారిని పట్టించుకోవడం లేదని కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంపాదకీయం

మేల్కొలుపు

ఆత్మవిశ్వాసం మనిషిలో అద్భుతమైన ఉత్తేజాన్ని నింపుతుంది. అపజయాలు ఎదురైనా...ఎదురుదెబ్బలు తగిలినా-ఆత్మవిశ్వాసమున్న వారు, తమపై తమకు నమ్మకమున్నవారు తొణకరు, బెణకరు. అపజయాలను తట్టుకుని, అడ్డంకులను దాటుకుని ముందుకు సాగిపోతూనే వుంటారు. మనిషికి జీవితం పోరాటాన్ని నేర్పుతుంది. ఆది మానవుడి నుంచి ఆధునిక మానవుని వరకూ నిత్యం జీవితంతో పోరాటం చేస్తూనే వుంటాడు మనిషి. 'ఏదీ తనంత తానై నీ దరికి రాదు/ శోధించి సాధించాలి... అదియే ధీరగుణం' అంటాడు మహాకవి శ్రీశ్రీ. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగినప్పుడే అనుకున్నది సాధించగలుగుతారు. ప్రతి వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ కీలకం. ఈ దశలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుండాలి. ఆ బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపైనే వుంటుంది. అప్పుడే వారు తమ జీవితాలను అందమైన దృశ్యకావ్యంగా మలచుకోగలుగుతారు. 'జీవితం నవనీతం పాత్ర మీద/ చెదరిపడనీకు రాయినీ రప్పనీ/ పగులుతుంది స్వప్నం/ రగులుతుందీ దు:ఖం/ అందుకే/ బ్రతుకు ఉలిపిరి కాగితం చందం' అంటాడు తిలక్. ఆత్మస్థైర్యంతో సమస్యలను ఎదుర్కోగలిగే మనోవికాసాన్ని పిల్లలకు అందించడంలో నేటి విద్యావ్యవస్థ విఫలమైంది.

కార్పొరేట్ చదువుల పుణ్యమాని విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ర్యాంకులు, జీపిఎ అంటూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎవరు నిర్దేశించుకున్న లక్ష్యాలను వారు చేరుకోడానికి ప్రత్యేక శ్రద్ధ పేరుతో విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్నారు. ఈ కార్పొరేట్ చదువులు విద్యార్థులకు కత్తి మీద సాములా తయారయ్యాయి. తాము పెట్టుకున్న ఆశలను పిల్లలు నెరవేరుస్తారో లేదోనని తల్లిదండ్రుల అత్యాశ... పిల్లల పాలిట యమపాశంగా మారుతోందని, ర్యాంకుల కోసం కాలేజీ యాజమాన్యాల అతి క్రమశిక్షణ విద్యార్థుల్లో విరక్తి భావాన్ని కలిగిస్తున్నాయని విద్యారంగ నిపుణుల అభిప్రాయం. దానికి తాజా నిదర్శనమే... రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ఫలితాలు విడుదల తర్వాత 9 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. మరో ఇద్దరు ఆత్మహత్యాయత్నం చేశారు. తిలాపాలం తలా పిడికెడు అన్నట్టుగా... రాష్ట్రంలో నూతనంగా ఎన్ఎస్ఈపి అమలు పేరుతో 292 హైస్కూళ్లలో, 131 కేజీబివిల్లో ఆగమేఘాల మీద ఇంటర్మీడియెట్ ప్రారంభించారు. ప్రారంభించిన వాటిలో తరగతి గదుల్లేక, పుస్తకాలు లేక విద్యార్థులు అవస్థలు పడ్డారు. చివరికి పాఠాలు చెప్పే టీచర్లను సైతం నియమించకుండా...హైస్కూల్ టీచర్లతోనే పాఠాలు చెప్పించడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. 'విద్యాసంస్థల విధివిధానాలు సరిగ్గా లేవని, దీంతో విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారని, వారి కుటుంబ సభ్యులకు పుట్టెడు దు:ఖాన్ని మిగులుస్తున్నారని సాక్షాత్తూ...సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై. చంద్రచూడ్ ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రతి విద్యార్థీ ఆత్మవిశ్వాసాన్ని, వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగు పర్చుకుంటూ...సవాళ్లను అధిగమించాలి. కఠోర శ్రమతో తమ లక్ష్యాలను చేరుకోవాలి. క్షణికావేశంతో... సమస్యలను ఎదుర్కోలేని మానసిక బలహీనతకు లోనైతే... జీవితం అంధకారమౌతుంది. ఆత్మహత్య ప్రతిదీ విషాదమే. ఒక్క క్షణం ఆలోచిస్తే... చనిపోయి సాధించేదేమీ లేదని అర్థమవుతుంది. సమస్యకు పరిష్కారం తెగించి పోరాడటంలోనే వుందని విదితమవుతుంది. 'పట్టుదల, తెగింపు వుంటే, జీవితాన్ని పూలబాటగా మార్చుకోగలరు' అంటాడు ప్రముఖ రచయిత బుచ్చిబాబు. విద్యార్థులు పరీక్షలను ఒక సవాలుగా స్వీకరించాలి. విజయం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలి. అందమైన భవిష్యత్తుకు చదువు ఒక నిచ్చెన. ఆ నిచ్చెన మెట్లను విజయవంతంగా అధిరోహించేందుకు కృషి చేస్తేనే విజయం వరిస్తుంది. అదే సమయంలో తల్లిదండ్రులు, స్కూళ్ళ, కాలేజీల యాజమాన్యాలు... తీవ్రమైన ఒత్తిళ్ల మధ్య ర్యాంకులు సాధించే పద్ధతిలో కాకుండా, వారు ఇష్టపడి చదివే వాతావరణాన్ని కల్పించాలి. ప్రభుత్వాల ఏకపక్ష నిర్ణయాలు విద్యార్థులకు ప్రాణసంకటంగా మారుతున్నాయని, వారి కుటుంబాల్లో చీకట్లను నింపుతున్నాయనే వాస్తవాన్ని గుర్తించాలి. 'ఎక్కడ మనసు నిర్భయంగా వుంటుందో/ ఎక్కడ మనుషులు తలెత్తి తిరుగుతారో/ ఎక్కడ జ్ఞానం విరివిగా వెలుస్తుందో/ ...ఆ స్వేచ్ఛా స్వర్గానికి/ తండ్రీ...నా దేశాన్ని మేల్కొలుపు' అంటాడు విశ్వకవీంద్రుడు. అలా స్వేచ్ఛగా జ్ఞానం వెల్లివిరిసిన చోటనే విద్యాకుసుమాలు నిర్భయంగా... స్వేచ్ఛగా తలెత్తి తిరుగుతాయి.

మహనీయుల మాట

కుదిరితే పరుగెత్తు...
లేకపోతే నడువు...
అదీ చేతకాకపోతే...పాకుతూ పో
అంతేకాని...ఒకే చోట
అలా కదలకుండా వుండిపోకు.

- శ్రీశ్రీ

జననం : 30.4.1910
మరణం : 15.6.1983

శ్రమను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి

సందర్భం

వి. శ్రీనివాసరావు

ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉంది. మోడీ విజన్ విఫలమైంది. అభివృద్ధి పథంలో నడుస్తుందని బాకా వాయించుకుంటున్న మన దేశ ఆర్థిక వ్యవస్థ గత నాలుగు సంవత్సరాలుగా మందకొడిగా సాగుతున్నది. మోడీ విజన్ దేశాన్ని మతోన్మాదం వైపు మళ్లించింది. 2024 ఎన్నికలు సమీపిస్తుండటంతో తిరిగి విజన్ 2047 అంటూ కొత్తరాగం అందుకున్నారు. ఆర్థిక మాంద్యం, అధిక ధరలు, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు తీవ్రతరమవుతున్నాయి. ఆశ్రిత పెట్టుబడిదారీ విధానంతో సంపద అదానీ లాంటి కొద్దిమంది దగ్గర అతి కొద్ది కాలంలో కుప్పలు కుప్పలుగా పోగుబడింది. ప్రపంచంలోనే కొద్ది మంది భారతీయులు అపర కుబేరులుగా మారిపోయారు. తలసరి ఆదాయంలో ప్రధాన దేశాల్లో భారతదేశం వెనుకబడింది. ఈ స్థితిలో యువతరం భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కొనసాగుతున్నది. పరిష్కారం కోసం అన్వేషణ సాగుతున్నది. పెట్టుబడిని ప్రోత్సహిస్తే సంపద పెరిగి అందరికీ లాభం జరుగుతుందని కొందరు వాదిస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పాలకులే శ్రమశక్తిని అణచివేస్తున్నారు. అందుకనుగుణంగా చట్టాలనే మార్చివేశారు. చారిత్రాత్మక మేడే సాధించిన విజయాలను కూడా చెత్తకుప్పలో వేస్తున్నారు. ఎనిమిది గంటల పనికి బదులుగా 12 గంటలు పని చేయాలని నిర్బంధిస్తున్నారు. నేటి ఆర్థిక సంక్షోభానికి ఇదే మూల కారణం. కాని సంక్షోభాన్ని అధిగమించడానికి పెట్టుబడిదారులు పాలకులను శాసించి శ్రమను మరింతగా దెబ్బకొడుతున్నారు. ఈ సమాజం ఒక విష వలయంలో ఇరుక్కుపోతోంది. దీనికి ప్రత్యామ్నాయం శ్రమను ప్రోత్సహించడమే. శ్రమను ప్రోత్సహిస్తే కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థ పరుగులు తీస్తుంది. శ్రమకు, పెట్టుబడికి మధ్య జరిగే ఈ పోరాటంలో ఎవరు గెలుస్తారు అన్న దాని మీద భారతదేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

మన రాష్ట్రాన్ని మేం అభివృద్ధి చేశామంటే మేము చేశామని వైయస్ఆర్ కాంగ్రెస్, తెలుగుదేశం పోటీ పడి ప్రచారం చేసుకుంటున్నాయి. మోడీ విజనే తన విజన్ అంటున్నారు చంద్రబాబు. తాము పెట్టుబడులు తేవడం వల్లే అభివృద్ధి జరిగిందని ఇద్దరూ బాకాలూదుకుంటు న్నారు. వీళ్లిద్దరిలో ఎవరూ కూడా శ్రామికుల కష్టాన్ని గుర్తించడం లేదు. రాష్ట్రంలో రైతులు, కూలీలు, కార్మికులు, వృత్తిదారులు తాము పొందుతున్న ఆదాయాలకు పదింతలు సమాజానికి, ప్రభుత్వాలకు ఇస్తున్నారు. శ్రమను ధారపోయడమే కాదు పన్నులు కూడా అత్యధికంగా కట్టి జిఎస్‌టి దోపిడీకి గురవుతున్నదీ వీరే. శ్రమ దోపిడీకే కాదు సామాజిక, లింగ, ప్రాంతీయ వివక్షతలకు కూడా ఈ వర్గాలు గురవుతున్నాయి. కుల వివక్షత రాష్ట్రంలో విస్తారంగా అమలవు తోంది. కులాన్ని బట్టి వేతనాలు ఇప్పటికీ అమలవుతున్నాయి. బిజెపి అధికారంలోకి వచ్చాక అగ్రకుల దురహంకారం ఇంకా పెరిగింది. వైసిపి, టిడిపి ఏ పార్టీ కూడా కుల వివక్షతపై పోరాడటం లేదు. కులాన్ని ఒక ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంటున్నారు. సోషల్ ఇంజనీరింగు పేరుతో కులాల మధ్య కుంపటి పెట్టి శ్రామిక జనాలను చీల్చి పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తున్నారు. అన్ని రకాల అసమానతలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు సాగించేందుకు మేడే స్ఫూర్తినిస్తుంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా ఈ పోరాటాలు సాగాలి.

అదానీ నమూనా అభివృద్ధి వట్టి గాలిబుడగ

పెట్టుబడిదారీ విధానం కూడా సంపద సృష్టిస్తుంది. అయితే పెరిగే సంపద కొద్దిమంది చేతుల్లోకి పోతుంది. అత్యధికులు బికారులవుతున్నారు. సంపద పంపిణీలో ఉన్న అసమానతలే ఇందుకు కారణం. ప్రభుత్వాలు తమ అనుంగులకు అనుకూలంగా ఆదాయాన్ని పున:పంపిణీ చేస్తాయి. ఫలితంగా నిరుద్యోగం, పేదరికం పెరుగుతున్నాయి. ఆశ్రిత పెట్టుబడితో పెట్టుబడిదారుల్లో కూడా ప్రభుత్వాధి నేతలకు దగ్గరగా ఉండే వారికి అనుకూలంగా విధానాలు చేస్తారు. కానీ అదానీ నమూనా దానికి కూడా భిన్నంగా ఉంది. అభివృద్ధి పేరుతో అదానీకి పెద్దపీట వేసి అశ్వమేధ యాగం చేస్తున్నారు మోడీ. సంపద సృష్టించడానికి బదులు ఉన్న సంపదను కాజేసే కొత్త పద్ధతులు కనిపెట్టారు. ఇప్పటికే ఉన్న పరిశ్రమలు, ప్రాజెక్టులపై ఆధిపత్యం, సూట్‌కేసు కంపెనీల ద్వారా షేర్ మార్కెట్ రిగ్గింగ్, ప్రకృతి వనరులపై ఆధిపత్యం, ప్రభుత్వ సంస్థలను సొంతం చేసుకోవడం వంటి పద్ధతులతో మెగాస్పీడుతో సంపద పోగేసుకుంటున్నారు. మన రాష్ట్రంలో కృష్ణపట్నం ఓడరేవు, గంగవరం పోర్టు అదానీ వశమయ్యాయి. విశాఖ ఉక్కును సొంతం చేసుకోవడానికి పావులు కదుపుతున్నారు. వీటివల్ల అదనంగా పెట్టుబడి వచ్చేది లేదు.

ఉపాధి పెరిగేది లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు బదులు మరొక ఉక్కు ఫ్యాక్టరీ పెడితే కొన్ని వేల మందికి ఉద్యోగాలు వస్తాయి. సంపద పెరుగుతుంది. కానీ ఆ పని చేయటం లేదు. మానిటైజేషన్ పేరుతో రైల్వేస్టేషన్లు, హైవేలు, పోర్టులు, విమానాశ్రయాన్ని కొనుగోలు కూడా చేయకుండానే లీజ్ పద్ధతిపై దీర్ఘకాలం పెత్తనం చేస్తారు. ఐటీలో అదానీకి అనుభవం లేకున్నా విశాఖ పరిసరాల్లో 400 ఎకరాలు డేటా సెంటర్ల కోసం కేటాయించారు. పెట్టుబడి లేకుండానే లాభాలు దోచుకోవడం మోదానీ నమూనా అభివృద్ధి. పెట్టుబడిదారీ వికృత పద్ధతులకు దృష్టాంతమిది.

ప్రజల ఆదాయాలు పెంచే విజన్ కావాలి

రాష్ట్ర ప్రజల ఆస్తులు, ఆదాయాలు పెంచడానికి బదులుగా కార్పొరేట్ కంపెనీల ద్వారా ఉత్పత్తి పెంచి విదేశాలకు ఎగుతమతి చేసి సంపద పెంచాలని పాలక వర్గాలు అంటున్నాయి. కానీ నేటి సంక్షోభ పరిస్థితులలో మన వస్తువులకు ప్రపంచ మార్కెట్లో గిరాకీ దొరకదు. రాజీవ్ గాంధీ హయాంలో జరిగిన పొరపాటు అదే. ఆ తర్వాత 1990లలో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాం. దాని నుండి బయటపడటానికి సంస్కరణల పేరుతో ప్రైవేటీకరణ విధానాలు అమలు చేశారు. అవే నాడు వినాశకరంగా మారాయి. అనుభవం నుండి నేర్చుకొని ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేస్తేనే అభివృద్ధి సాధ్యం.

కమ్యూనిస్టుల విజన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

1946లోనే "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" పేరుతో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిపై ఒక సమగ్రమైన విజన్‌ను పుచ్చలపల్లి సుందరయ్య ప్రజల ముందుంచారు. ఆ విజన్ ఇప్పటికీ అమల్లోకి రాలేదు. కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తేనే ఆ విజన్ అమలవుతుంది. 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం రాష్ట్ర భవిష్యత్తుపై అనేక మందిలో ఆందోళన పెరిగింది. చంద్రబాబు నాయుడు అనుభవం రీత్యా త్వరగా అభివృద్ధి చేస్తారని పట్టం కట్టారు. ఆయన గత కాలపు సంస్కరణల వారసత్వాన్ని కొనసాగించి అభివృద్ధిని కేంద్రీకరించటంతో ప్రజల్లో అసంతృప్తి పెరిగి 2019లో ఓడిపోయారు. ప్రజల అసంతృప్తిని సంక్షేమ కార్యక్రమాల వైపు మళ్ళించి జగన్ మోహన్ రెడ్డి గెలుపొందారు. గత నాలుగు సంవత్సరాలుగా నవరత్నాల పేరుతో సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థ వైఫల్యంతో మరో ప్రత్యామ్నాయం కోసం యువతలో అన్వేషణ సాగుతోంది. వారికి మార్గం చూపించగలిగింది సోషలిజమే.

సామాజిక న్యాయం భూపంపకంతోనే సాధ్యం

మన రాష్ట్రంలో భూమిలేని పేద కుటుంబాలు 45 లక్షలు ఉన్నాయి. వ్యవసాయానికి అనువుగా ఉండే కోటి 20 లక్షల ఎకరాల భూమి ఖాళీగా ఉంది. దీన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. వారు పరిశ్రమలు పెట్టరు. ఉద్యోగాలు ఇవ్వరు. ఆ భూములను బ్యాంకులో తాకట్టు పెట్టి రుణాలు తీసుకొని ఎగ్గొట్టి బ్యాంకుల్ని దివాళా తీయిస్తున్నారు. మన రాష్ట్రంలో కామందులు బ్యాంకులకు పడ్డ బకాయి లక్ష కోట్లపైనే ఉంది. రైతు భరోసా కేంద్రాలను ప్రైవేటు సర్వీసు కంపెనీల పరం చేసేందుకు జగన్ ప్రభుత్వం పూనుకుంటున్నది. దొడ్డిదారిన కార్పొరేట్ కంపెనీలకు గేట్లు తెరుస్తున్నారు. ఇలాంటి మోసగాళ్లకు భూములు కట్టబెట్టే బదులుగా వ్యవసాయంపై ఆసక్తి ఉండి కష్టంచేసే పేదలకిస్తే బంగారం పండిస్తారు. వారికి ప్రభుత్వ ప్రోత్సాహం కావాలి. బ్యాంకులు పంట రుణాలు ఇవ్వాలి. ఆధునిక టెక్నాలజీని ఉపయోగించే పద్ధతిలో రైతులకు శిక్షణ ఇవ్వాలి. ఆధునిక యంత్రాలు సహకార సంఘాల ద్వారా సరఫరా చేయాలి. ఇరిగేషన్ సౌకర్యం అభివృద్ధి చేస్తే కనీసం ఒక పంటకు నీటిపారుదల సౌకర్యం కల్పించవచ్చు. రెండో పంట ఆరుతడి లేదా మెట్ట పంట వేయొచ్చు. మార్కెట్లో ప్రభుత్వ రంగ సంస్థలు జోక్యం చేసుకొని గిట్టుబాటు ధర గ్యారెంటీ చేయవచ్చు. ఉదాహరణకి ఎకరాకు 40 బస్తాలు పండితే బస్తాకు రూ.2100 ఇస్తే, రూ.85 వేల ఆదాయం వస్తుంది. ఇప్పుడు వస్తున్న ఆదాయం మీద ఇది రూ.35 వేలు ఎక్కువ, సంవత్సరానికి రెండు పంటలు పండితే రెండున్నర ఎకరాల మీద ఒక కుటుంబానికి సంవత్సరానికి రూ. లక్ష 87 వేలు వస్తుంది. రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. తద్వారా గ్రామీణ ప్రజల సౌకర్యాలు పెరుగుతాయి. కొనుగోలు శక్తి పెరుగుతుంది. బట్టలు, చెప్పులు, సబ్బులు, వాహనాలు వగైరా కొంటారు. పిల్లలకు చదువు చెప్పిస్తారు. పెద్దలకు వైద్యం చేయిస్తారు. ఉదాహరణకు మన రాష్ట్రంలోని పేదలు తమ పిల్లలకు కనీసం ఒక కాటన్ చొక్కా కొనుగోలు చేస్తే టెక్స్‌టైల్ పరిశ్రమలో లక్ష మందికి ఉపాధి కలుగుతుంది. అంటే ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదువుకున్న అనేకమందికి ఉద్యోగాలు దొరుకుతాయి. పత్తి పంటకు డిమాండ్ పెరిగి రైతుకు గిట్టుబాటు ధర వస్తుంది. పాలు, పండ్లు, కూరగాయలకు డిమాండ్ పెరుగుతుంది. చిన్న చిన్న వ్యాపారాలు పెరుగుతాయి. ప్రతి ఒక్కరికి పని దొరుకుతుంది. అప్పుడే వ్యవసాయం నిజమైన పండుగవుతుంది. దీనివల్ల వలసలు తగ్గి ఆయా ప్రాంతాలకు పరిశ్రమలు నడిచి వస్తాయి. గ్రామాలకు, పట్టణాలకు మధ్య అగాధం తగ్గిపోతుంది. పట్టణాల్లో ఉండే సౌకర్యాలు గ్రామాలకు వస్తాయి. వ్యవసాయం పునాదిగా పరిశ్రమలు పెరిగితే ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం వస్తుంది. ఈ వ్యవస్థ మీద ఆధారపడి సర్వీస్ రంగం పెరుగుతుంది. బ్యాంకింగ్, రిటైల్ వ్యాపారం, రియల్ ఎస్టేట్, టూరిజం, హోటల్ బిజినెస్ ఇలా అన్ని రంగాలు అభివృద్ధి అవుతాయి. ఐటీ, సినిమా, మీడియా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి అవకాశం ఉంది. వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధి కాకుండా అంతర్గత మార్కెట్ పెరగదు. మోడీ తరహా అభివృద్ధి విదేశీ మార్కెట్లపై ఆధారపడి ఉంటుంది. విదేశీ పెట్టుబడి కోసమే ఇక్కడ ప్రాథమిక సౌకర్యాల కల్పనపై కేంద్రీకరిస్తున్నారు. దీని వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరగవు. దేశీయ సంపదా పెరగదు.

సంక్షేమం అభివృద్ధీ రెండూ అవసరమే

సంక్షేమం, అభివృద్ధికి పోటీ పెట్టి ఉచితాలు ఇచ్చినందువల్ల సంపద వృధా అయ్యి అభివృద్ధి దెబ్బ తింటుందని, ప్రజలు సోమరిపోతులవుతున్నారని కొంతమంది వాదిస్తున్నారు. దీనికి ఎలాంటి శాస్త్రీయ ఆధారం లేదు. సంక్షేమం అభివృద్ధికి తోడ్పడేదే. ప్రజలకు ఏ రూపంలో ఆదాయం వచ్చినా అది కొనుగోలుశక్తిగా మారుతుంది. ఉత్పత్తి పెరుగుదలకు తోడ్పడుతుంది. సంక్షేమ కార్యక్రమాలకు ఉచితాలని పేరు పెట్టడం అన్యాయం. ఇది సామాన్య ప్రజల హక్కు. తాము పోగొట్టుకున్న ఆదాయంలో అతి కొద్ది భాగమే సంక్షేమ కార్యక్రమాల రూపంలో తిరిగి పొందుతున్నారు. ఇవి ఎవరి దయా దాక్షిణ్యాలపై నడిచేవి కావు. తమ స్వంత డబ్బే పంపిణీ చేస్తున్నట్లుగా వైయస్సార్ కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. తాజాగా చంద్రబాబు నాయుడు రిపబ్లిక్ టీవీ ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతూ మోడీ అమలు చేస్తున్న విజన్ 2047ను బలపరుస్తున్నట్లుగా ప్రకటించారు. అదే మోడీ విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేస్తున్నారు. ఉచిత పథకాల పేరుతో సంక్షేమ పథకాలపై దాడి చేస్తున్నా జగన్, చంద్రబాబు ఇద్దరూ మాట్లాడటం లేదు.

ఆధునిక టెక్నాలజీ అందరికీ అందాలి

కమ్యూనిస్టులు ఆధునిక టెక్నాలజీకి వ్యతిరేకమన్న అపోహ కొందరిలో వుంది. కాని నేడు ఏ రాష్ట్రం కన్నా కమ్యూనిస్టులు అధికారంలో ఉన్న కేరళలో డిజిటల్ టెక్నాలజీ విస్తరణ ఎక్కువగా ఉంది. ప్రపంచంలోనే కమ్యూనిస్టు చైనా టెక్నాలజీలో ముందంజలో ఉంది. మన దేశంలో ప్రస్తుతానికి కార్పొరేట్ శక్తులకి మాత్రమే ఈ పరిజ్ఞానం అందుబాటులో ఉంది. టెక్నాలజీ అవసరమైన రంగాల్లో ప్రైవేటు పెట్టుబడిని ఆహ్వానించవచ్చు. కమ్యూనిస్టులు ప్రైవేటు పెట్టుబడికి వ్యతిరేకం కాదు. దాని ఆధిపత్యానికి వ్యతిరేకం. పెట్టుబడి ఆధిపత్యంతో టెక్నాలజీ దోపిడీకి సాధనంగా మారింది. టెక్నాలజీ ఫలాలు అందరికీ అందాలనేది కమ్యూనిస్టుల లక్ష్యం.

టెక్నాలజీ అభివృద్ధి కోసం మండలానికి ఒక సమగ్ర శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, మార్కెట్ డిటైల్ కేటరింగ్ సెంటర్ ని ఏర్పాటు చేయాలి. ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకు రావాలి. ఒక్క మాటల్లో చెప్పాలంటే వృత్తుల అప్‌గ్రెడేషన్ ప్రోగ్రాం నిర్వహించాలి. గ్రామాల్లో చేతి వృత్తిదారులు, చిన్న చిన్న వ్యాపారస్తులు, వ్యవసాయేతర వృత్తులు చేసుకునే వాళ్ళు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎందరో ఉన్నారు. వారి హక్కులకు భద్రత లేదు. ఉద్యోగాలకు గ్యారెంటీ లేదు. ఇలాంటి వాళ్ళ భద్రతకు, సంక్షేమానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలి. గిగ్ వర్కర్లు, ప్లాట్‌ఫారం వర్కర్ల పేరుతో చాలామంది తాత్కాలిక ఉద్యోగాలు చేస్తున్నారు. ఒకే వ్యక్తి ఒకేరోజు నాలుగు రకాల పనులు చేస్తుంటారు. ఇలాంటి వాళ్ళని "ప్రికేరియట్స్" అంటారు. నివాస ప్రాంతాలు ప్రాతిపదికగా పనిచేసే ఇలాంటి వారందరి భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి. తద్వారా పట్టణ పేదల ఆదాయం పెరుగుతుంది.

రాష్ట్రంలో డిజిటల్ టెక్నాలజీ

విద్య, వైద్యం, వ్యవసాయం తదితర అన్ని రంగాల్లో డిజిటల్ టెక్నాలజీ అవసరం. భూమి, యంత్రాలు లాగానే డేటా కూడా ఆస్తిగా మారింది. డేటా సేకరణ అతి పెద్ద వ్యాపారం. యువతరానికి ఉచిత డిజిటల్ సేవలు ఎరగా వేసి డేటా సేకరించి పెద్ద ఎత్తున కార్పొరేట్ కంపెనీలు లాభాలు పిండుకుంటున్నాయి. భారత దేశంలో ఒక సంవత్సర కాలంలో రమారమీ పదివేల కోట్ల ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. పేదలలో కూడా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఆధార్ అనుసంధాన యాప్‌లను వినియోగిస్తున్నారు. అమెరికాలో ఇప్పటికి 2701, చైనాలో 443, భారత దేశంలో 138 మాత్రమే ఉన్నాయి. చైనా జనాభాను దాటిన మనకి ఇప్పుడున్న సామర్థ్యం కన్నా కనీసం మూడు రెట్ల సామర్థ్యం కావాలి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి సేవల పెరుగుదలతో ఇది రానున్న రోజులలో పెరిగే అవసరమే కానీ తరిగేది కాదు. డేటా ప్రైవసీని కాపాడటానికి, జాతీయ భద్రత దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ వ్యాపితంగా అవసరమయ్యే డిజిటల్ సేవలన్నింటికీ అవసరమైన డేటా సెంటర్లకు ఒక కారిడార్‌ని ఏర్పాటు చేయాలి. మన డేటా మన దేశంలోనే ఉండాలి. పోలింగుకు వాడే ఇవియం యంత్రాల పని పారదర్శకంగా ఉండాలి. ఇవి చోరీకి గురి కాకుండా భద్రత కల్పించాలి. వివిధ ప్రైవేట్ సంస్థలకు కూడా ఈ సేవలు అవసరమౌతాయి. అందుకనే అనుబంధిత క్లస్టర్లను కూడా ఏర్పాటు చేయాలి. ఈ కేంద్రాలన్నింటిలో 75 శాతం ఉద్యోగాలను ఒక అయిదు సంవత్సరాల పాటు మన రాష్ట్ర యువతకి కేటాయించాలి. తద్వారా మన రాష్ట్రం నుండి పెద్దఎత్తున సాగుతున్న మేథో వలసలను ఆపవచ్చు. మన రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగు కాలేజీల సంఖ్యకనుగుణంగా ఉద్యోగాల కల్పన లేదు. ఏ హైదరాబాద్‌కో, బెంగళూర్‌కో లేదా అమెరికాకో పోతున్నారు. ఇక్కడే ఐ.టి, డేటా సెంటర్లు అభివృద్ధి అయితే అది రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుంది. మన రాష్ట్రంలో చదువుకున్న యువతకి అవసరమైన నైపుణ్యంలో శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం వ్యవస్థాగత ఏర్పాట్లను చేయాలి.

మారిన ప్రపంచ పరిస్థితులు, కోవిడ్ మూలంగా పెరిగిన చిప్స్ కొరత వగైరా కారణాల రీత్యా, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక స్టేట్ ఆఫ్ ఆర్ట్ చిప్స్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి. అమెరికా చైనా మీద పెడుతున్న ఆంక్షలను మనం పరిశీలించినప్పుడు శ్రీహరికోట తరహా కేంద్రాన్ని ఈ రంగానికిక్కడ ఏర్పాటు చేయాలి. రానున్న రోజులలో దేశీయ అవసరాలకి, ప్రపంచవ్యాపితంగా కూడా పెరుగుతున్న డిమాండును దృష్టిలో ఉంచుకొని కావాల్సిన చిప్స్ తయారీకి ఒక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలి.

శ్రమకు (మానసిక, శారీరక) ప్రోత్సాహమిస్తే, పెట్టుబడి అందుకు తోడయితే రాష్ట్ర అభివృద్ధికి చక్కని నమూనా అవుతుంది. యువత ఉన్నత భవిష్యత్తుకు తోడ్పడే ప్రత్యామ్నాయ విధానాల కోసం పోరాడాలి.

/ వ్యాసకర్త సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి /

మేడే స్ఫూర్తితో సమరశీల పోరాటాలు

వ్యవసాయం, పరిశ్రమలే పునాది

ఆర్థిక వ్యవస్థలో - వ్యవసాయం, పరిశ్రమలు, సర్వీస్ రంగం - మూడు ముఖ్యమైన రంగాలు ఉన్నాయి. వీటికి అనుసంధానంగా ప్రాథమిక సౌకర్యాల (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) కల్పన ఉంటుంది. మనది ప్రధానంగా వ్యవసాయక రాష్ట్రం. కీలకమైన భూమి అత్యధిక భాగం భూస్వాముల చేతుల్లో ఉంది. వారు నేరుగా సేద్యం చేయరు. పెట్టుబడి పెట్టరు. భూమిని కూలీలు, పేద రైతులకు కౌలుకి ఇస్తారు. పేద రైతులు అప్పులు చేయాలి. బ్యాంకులు రుణాలు ఇవ్వవు. ప్రభుత్వం సహాయం చేయదు. అందువల్ల వారు కేవలం రెక్కల కష్టంతోనే ఉత్పత్తి చేస్తారు. అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతు ఆధారంగా వ్యవసాయ అభివృద్ధి చేయడానికి బదులుగా వ్యవసాయ రంగంతో ఏమాత్రం సంబంధం లేని కార్పొరేట్ కంపెనీలకు ఈ రంగాన్ని అప్పగించేందుకు మోడీ ప్రయత్నించారు. దీనికి జగన్, చంద్రబాబు ఇద్దరూ మద్దతునిచ్చారు. ఈ విధానం అమల్లోకి వస్తే రైతులు భూములు కోల్పోతారు. కౌలుదారులకు భూమి దొరకదు. వ్యవసాయ కూలీలకు ఉపాధి ఉండదు. గ్రామీణ ప్రాంతాల నుండి వలసలు పెరుగుతాయి. పట్టణీకరణ విస్తరిస్తుంది. తత్ఫలితంగా భూ పరిమితి చట్టాలు గల్లంతవుతాయి. భూకేంద్రీకరణ పెరుగుతుంది. నూతన తరహా పెట్టుబడిదారీ వ్యవస్థ వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తుంది. ఈ పరిణామం అత్యధిక ప్రజల ప్రయోజనాలను దెబ్బ కొడుతుంది.

పారిశ్రామికీకరణతోనే ఉద్యోగాలు

రాష్ట్రంలో పారిశ్రామికీకరణకు పుష్కలంగా అవకాశాలున్నాయి. వ్యవసాయాధారిత పరిశ్రమలు, ఆక్వా, పౌల్ట్రీ, హార్టీకల్చర్ ఇత్యాది గ్రామీణ ఉత్పాదనకి సంబంధించిన ఐటీ టెక్నాలజీ, బయోటెక్నాలజీల కలయికతో ఉత్పత్తి పద్ధతులలో పెను మార్పులు సంభవిస్తున్నాయి. ఉత్పాదకతను పెంచుకునే అవకాశాలు అనేకమున్నాయి. వీటన్నింటికీ సంబంధించిన ఒక ఉత్పత్తి పరిశోధనా కేంద్రం స్థాపించాలి. రాష్ట్రంలో ఎస్ఇజడ్, గ్రోత్ సెంటర్లు, ఇండస్ట్రియల్ కాంప్లెక్స్‌లు, క్యారిడార్లు పేరుతో పారిశ్రామికీకరణకు ప్రణాళికలు రూపొందించారు. కానీ అక్కడ అవి వాస్తవ రూపం ధరించలేదు. ఆ పేరుతో వేలాది ఎకరాలను రైతుల నుంచి బలవంతంగా గుంజుకున్నారు. ఆ భూమిని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు తెచ్చుకొని ఎగ్గొట్టి బ్యాంకుల్ని ముంచేస్తున్నారు ఎలాంటి ఆర్థిక మోసాలు జరక్కుండా నివారించేందుకు కఠినమైన చట్టాలు తీసుకురావాలి. పరిశ్రమలు పెట్టకుండా ఐదేళ్లకు మించి భూములు ఖాళీగా ఉంటే వాటిని వెనక్కి తీసుకొని వ్యవసాయాభివృద్ధికి పేదలకివ్వాలి. ఎలాంటి ఉత్పత్తికి తోడ్పడకుండా భూములు ఖాళీగా ఉంచడం నేరంగా భావించాలి.

సెటైర్

మౌనమేలనోయి!

ప్రధాని కార్యాలయం అంతా హడావుడిగా ఉంది. ఈసారి తన మనసులోని మాట ఏమై ఉంటుందో ఊహించి ఫేస్‌బుక్, ట్విట్టర్ మొదలైన సోషల్ మీడియా వేదికల్లో చర్చలకు పెట్టాలని పెద్దాయన ఆలోచిస్తున్నారట.

ఇంకేం! సోషల్ మీడియాకన్నా ముందే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలు నిద్రలేచాయి. వేడి వేడి డిస్కషన్లు, చర్చావేదిక లైవ్ ప్రోగ్రాములు ఎలక్ట్రానిక్ మీడియాలో హోరెత్తాయి. ఇక ప్రింట్ మీడియా తక్కువ తింటుందా! మొత్తానికి ఆ రోజు రానే వచ్చింది! అది పెద్దాయన మనసు లోని మాట బయటపెట్టే రోజు. ఇంతకుముందు కూడా పెద్దాయన మనసులోని మాటలు చాలా చెప్పారు. కాని ఈసారి వందవ మన్ కీ బాత్ కావడంతో భక్త బృందం ఆనందానికి హద్దులు లేవు.

"మిత్రోం" అన్నాడు పెద్దాయన. టీవీలు చూస్తున్నవారు, రేడియోలో వింటున్నవారు ఒక్కసారి నిశ్శబ్దమైపోయారు.

"మిత్రోం" అన్నాడు మళ్ళీ పెద్దాయన.

"ఆగు పెద్దాయనా!" అంటూ శబ్దం వచ్చింది. చూస్తున్న వారూ, వింటున్న వారూ ఆశ్చర్యపోయారు.

పెద్దాయన ముందు ఆశ్చర్యానికి..ఆ తర్వాత ఆగ్రహానికి లోనయ్యాడు. తన ఉపన్యాసానికి అడ్డు తగలటమా! ఎంత ధైర్యం? ఈ మనసులోని మాట వినటానికి మొత్తం ప్రపంచమే ఎదురు చూస్తుంటే.. ఆగమన్న అల్పజీవి ఎవరా అని అటూ ఇటూ చూశాడు! ఎవరూ కనబడలేదు. దాంతో మళ్ళీ ప్రారంభించ బోయాడు.

"మిత్రోం!" అంటుండగానే మళ్ళీ ఆగమంటూ శబ్దం వచ్చింది. అటూ, ఇటూ చూడబోయాడు.

"అటూ, ఇటూ చూడొద్దు! ఆగమంటున్నది నేనే" పెద్దాయన మాట్లాడుతున్న మైకు నుండే శబ్దం వచ్చింది.

గత పది సంవత్సరాలుగా నీ మనసులోని మాటలు వింటున్నాను. ప్రతిసారీ ఒక కొత్త సమస్యను ప్రస్తావించి, దానికి సమాధానమో వివరణో ఇస్తున్నారు. ఈసారి చిన్న మార్పు చేసుకుందాం! నా మనసులోని మాటలు మీకు చెబుతాను. ఆ మాటలకు మీ స్పందన ఏమిటో చెప్పండి" అన్నది మైకు.

పెద్దాయనకు తన వాక్ ప్రవాహం మీదా, తన విజ్ఞానం మీదా తిరుగులేని నమ్మకం. అందుకే కానివ్వమంటూ ఎడమ చేయి ఊపాడు.

"అయితే ఒక షరతు! నేనడిగే ప్రతి మాటకు మీ మనసులో ఉన్నది ఉన్నట్లు బయటకు చెప్పాలి! మీరు అబద్ధం చెప్పినా, నిజం బయటకు చెప్పకపోయినా మీరు శిలగా మారిపోతారు!" అన్నది మైకు.

పెద్దాయన ఒక్క క్షణం ఆలోచించాడు. తర్వాత సరేనన్నా తన శక్తి సామర్థ్యాల మీద అంత నమ్మకం మరి!

"దేశంలోని సహజ వనరులను, ఓడ రేవులను, విమానాశ్రయాలను, గోడౌన్లను ఆదానికి కట్టబెట్టడానికి మీ అధికారాన్ని వినియోగిస్తున్నారు! అదానీ కోసం నిబంధనలు మార్చుకున్నారు. అవసరమైతే చట్టాలు కూడా మార్చుతున్నారు. ఇటీవల ఆయనకు జిఎస్‌టి నుండి మినహాయింపు కూడా ఇచ్చారు! ఇదంతా దేనికోసం చేస్తున్నారు?" అడిగింది మైకు.

పెద్దాయన తనకు అలవాటైన రీతిలో మౌనంగా ఉండిపోయాడు! 5నిమిషాలు గడిచాయి. చూస్తుండగానే పెద్దాయన తొడల వరకూ శిలగా మారిపోయాడు. మైకు మళ్ళీ ప్రారంభించింది.

"దేశ రక్షణకు సైనికులు తమ ప్రాణాలు పణంగా పెడతారు. గత ప్రభుత్వాలు, సైనికులను పట్టించుకోలేదని మీరు పలుమార్లు విమర్శించారు! కాని పుల్వామాలో సైనికుల ప్రయాణానికి మీ ప్రభుత్వాన్ని హెలికాప్టర్లు కోరితే నిరాకరించారు! దాంతో తీవ్రవాదుల కుట్రకు బలై 39 మంది వీరసైనికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయమంతా మీకు తెలిసే జరిగిందని, మీ గవర్నరే స్వయంగా ప్రకటిస్తే, ఆయనపై సిబిఐ ఎంక్వైరీ పెట్టారు! పుల్వామా దుర్ఘటన గురించి మీ మనసు లోని మాట బయటకు చెప్పండి!" అడిగింది మైకు.

మైకు అడిగింది విననట్లు చూశాడు పెద్దాయన. మైకు నుండి చిన్న నవ్వు వినిపించింది. "మీకు వినిపించింది! మాకు కావల్సింది మీ మనసులోని మాట!"

పెద్దాయన ఆలోచిస్తున్నాడు. ఐదు నిమిషాలు గడిచాయి. పెద్దాయన 56 అంగుళాల ఛాతీ వరకు శిలగా మారిపోయింది!

"ఇక చివరి ప్రశ్న! దేశం తరపున ప్రాతినిధ్యం వహించి, పతకాలు, అవార్డులు సాధిస్తే మీరు వెంటనే వారికి అభినందనలు తెలుపుతారు! వారితో ఫొటోలు దిగుతారు! వారి విజయానికి మీ ప్రభుత్వం చేసిన కృషిని వివరిస్తారు! మంచిదే కాని గత కొంత కాలంగా దేశానికి బంగారు పతకాలు సాధించిన మహిళా రెజ్లర్లు, తమను ఒక ఎంపీ వేధిస్తున్నాడని నిరసన దీక్షలు చేస్తుంటే మీరు వారిని పిలిపించి మాట్లాడలేదు! వారికి మద్దతుగా ఒక్క ముక్క మాట్లాడలేదు! దేశానికి పతకాలు సాధించిన రెజ్లర్లకు అందునా మహిళలకు ఈ దేశంలో అవమానాలే జరుగుతాయా? మీ మనసులోని మాటను ఈ కార్యక్రమంలో తెలియచేయండి!" కోరింది మైకు.

పెద్దాయన తల అటూ ఇటూ ఆడిస్తున్నాడు. మౌనం మాత్రం వీడలేదు. సమయం ముగిసింది. పెద్దాయన పూర్తి శిలగా మారిపోయాడు!

- ఉషాకిరణ్

శ్రీచైతన్య రికార్డు ఫలితాలు

టాప్ ర్యాంకర్స్‌తో శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ

హైదరాబాద్ : జెఇఇ మెయిన్ 2023 ఫలితాల్లో తమ సంస్థ సంచలన రికార్డ్‌లను సృష్టించిందని శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుష్మ మాట్లాడుతూ.. ఓపెన్ కేటగిరీలో 300కు 300 మార్కులతో ఆలిండియా ఒక్కటవ ర్యాంక్‌ను తమ విద్యార్థి వెంకట కౌండిన్య పొందారని వెల్లడించారు. కె సాయినాథ్ శ్రీమంత్ టాప్ 10 ర్యాంక్‌లో నిలిచారని తెలిపారు. టాప్ 100లో 23 ర్యాంక్‌లు తమ సంస్థ విద్యార్థులకు దక్కాయన్నారు. 1000 లోపు 146 ర్యాంక్‌లు సాధించామన్నారు. టాప్ ర్యాంక్‌లు పొందిన వారిలో శ్రీచైతన్య టెక్నో స్కూల్స్ విద్యార్థులు సగం పైగా ఉన్నారన్నారు. నిరంతరం శ్రమించే తమ అధ్యాపక బృందం వల్లే ఇది సాధ్యమయ్యిందన్నారు. మెరుగైన ఫలితాలు సాధిస్తున్నందునే దేశ వ్యాప్తంగా ఐఐటి, ఎన్ఐటి ప్రవేశాల కోసం విద్యార్థులు శ్రీచైతన్యను ఎంచుకుంటున్నారన్నారు. తమ సంస్థ వ్యవస్థాపకులు బిఎస్ రావు కళ నెరవేరిందన్నారు.

నారాయణ జయకేతనం

విజేతలతో నారాయణ సంస్థల ప్రతినిధులు

హైదరాబాద్ : జెఇఇ మెయిన్‌లో తమ విద్యార్థులకు టాప్ ర్యాంక్‌లు వచ్చాయని నారాయణ గ్రూప్ ఓ ప్రకటనలో తెలిపింది. ఓపెన్ కేటగిరీలో ఆలిండియా స్థాయిలో 2,5,6 ర్యాంక్‌లతో తమ సంస్థ రికార్డ్‌లను సృష్టించిందని నారాయణ గ్రూప్ డైరెక్టర్స్ పి సింధూర నారాయణ, శరణి నారాయణ పేర్కొన్నారు. టాప్ 100లో తమ సంస్థ విద్యార్థులు 25 ర్యాంక్‌లను కైవసం చేసుకున్నారని తెలిపారు. లోహిత్ ఆదిత్య సాయి 2వ ర్యాంక్, కౌషల్ విజయ్ వార్గేయ 5వ ర్యాంక్, సాయి దుర్గారెడ్డి ఎన్ 6వ ర్యాంక్‌లను పొందారని వెల్లడించారు. అన్ని కేటగిరీల్లో 100 లోపు 108 ర్యాంక్‌లు సాధించామన్నారు. దేశ వ్యాప్తంగా 11 లక్షల మంది విద్యార్థుల పోటీపడగా.. నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారన్నారు. జెఇఇ మెయిన్ విద్యార్థులకు తాము అందిస్తున్న అనితర సాధ్యమైన శిక్షణ వల్లే ఈ ఘనత సాధ్యమయ్యిందన్నారు.

భాష్యం విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-గుంటూరు

అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో భాష్యం రామకృష్ణ, హనుమంతరావు

జెఇఇ మెయిన్-2023 ఫలితాల్లో భాష్యం ఐఐటి జెఇఇ అకాడమీ విద్యార్థులు ఆలిండియా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. గుంటూరు చంద్రమౌళినగర్‌లోని భాష్యం మెయిన్ క్యాంపస్‌లో శనివారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భం గా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఎ.మౌర్యనందన్ ఆలిండియా 3వ ర్యాంకు, వై.మణీందర్‌రెడ్డి 6వ ర్యాంకు, పి.నిశ్చల్‌సుభాష్ 7వ ర్యాంకు, టి.బాలకోటయ్య 8వ ర్యాంకు, సిహెచ్.కుందన్‌సాయి 9వ ర్యాంకు, కె.లక్ష్మిసూర్య 14వ ర్యాంకు, ఆర్.అక్షయ్‌కార్తీక్ 24వ ర్యాంకు, వి.దీపేష్ 28వ ర్యాంకు, ఐ.శివరామ్‌మణికంఠ 39వ ర్యాంకు, బి.లోకేష్ 46వ ర్యాంకు సాధించారని తెలిపారు. 50లోపు పది అత్యుత్తమ ర్యాంకులు, వందలోపు 18 ర్యాంకులు, రెండొందలలోపు 30 ర్యాంకులు, ఐదు వందలలోపు 59 ర్యాంకులు కైవసం చేసుకొని 74.86 శాతం సక్సెస్ రేటుతో తమ సత్తాచాటారన్నారు. ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు చైర్మన్ రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు అభినందనలు తెలిపారు.

నెల్లూరు 'నారాయణ'కు 2వ ర్యాంకు

భారీగా ఆల్ ఇండియా ర్యాంకులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నారాయణ విద్యార్థులు ఐఐటి, జెఇఇ మెయిన్స్-2023లో సత్తా చాటారు. శనివారం విడుదలైన ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఐదు ర్యాంకులు సాధించారు. నెల్లూరు నారాయణ ఐఐటి అకాడమీ జనరల్ కేటగిరిలో పి.లోహిత్ ఆదిత్య సాయి (ఎపిఎల్ నెం230310112476) రెండో ర్యాంక్ సాధించారు. జాతీయ ఐఐటి ఒబిసి కేటగిరిలో మొదటి ర్యాంక్ సాధించారు. ఆర్.మేఘన (ఎపిఎల్ నెం ఐ230310174215) 128వ ర్యాంకు, జి.ప్రణీత్ సాయి (ఎపిఎల్ నెం 230310125175) 245వ ర్యాంకు, కె.అర్జున్ (ఎపిఎల్ 230310085108) 739వ ర్యాంకు, పి.మృదుల్ కృష్ణారెడ్డి (ఎపిఎల్ నెం 230310108294) 759వ ర్యాంకు సాధించారు. ఇతర కేటగిరిలో పి.అభిషేక్ ప్రీతమ్ 288, పి.రోహిత్ కృష్ణ 380, వి.అశ్రిత్ రెడ్డి 437, ఎస్.భవన్ 611, పి.కృష్ణవేణి 758, ఆర్.ప్రణవ్ సాయి 832, ఎం.విఘ్నేశ్వర్ 876 ర్యాంకులు సాధించారు. నారాయణ విద్యా సంస్థలు అన్ని కేటగిరిల్లో వెయ్యిలోపు 29 మంది, 5 వేల లోపు 67 మంది, పది వేల లోపు 112 మంది, ఇరవై వేల లోపు 236 మంది, 30 వేలలోపు 425 మంది విద్యార్థులు సాధించినట్లు నారాయణ జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. నారాయణ ఐఐటిలో ఘనవిజయం సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపకులకు, నారాయణ సంస్థ అభినందనలు తెలిపింది.

విజేతల మనోగతం

విద్యార్థి పేరు : లోహిత్ ఆదిత్యసాయి
లక్ష్యం: కంప్యూటర్ సైన్స్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అవుతాను

విద్యార్థిని పేరు : మేఘన
లక్ష్యం : కంప్యూటర్ సైన్స్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అవుతాను

విద్యార్థి పేరు: జి.ప్రణీత్ సాయి
లక్ష్యం: కంప్యూటర్ సైన్స్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అవుతాను

విద్యార్థి పేరు: పి.మృదుల్ కృష్ణారెడ్డి
లక్ష్యం: కంప్యూటర్ సైన్స్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అవుతాను

విద్యార్థి పేరు: కె.అర్జున్
లక్ష్యం: కంప్యూటర్ సైన్స్ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అవుతాను

బిజెపికి ఎదురుగాలి!

● కర్ణాటకలో కాంగ్రెస్‌కు 132-140 సీట్లు ● కమలానికి 57-65 సీట్లు ● ఒపీనియన్ పోల్స్‌లో వెల్లడి

న్యూఢిల్లీ : రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ స్పష్టమైన మెజారిటీ దిశగా దూసుకువెళుతుందని, బిజెపి అత్యంత అధ్వానమైన పనితీరును కనబరుస్తుందని ఎన్నికల ముందు నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. కన్నడ సంస్థ ఎదినా ఈ సర్వేను నిర్వహించింది. 113 సీట్లకు పైగానే కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం వుందని తెలుస్తోంది. మే 10న ఒకే దశలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఓట్ల లెక్కింపు మే 13న జరుగుతుంది. 43శాతం ఓట్లతో కాంగ్రెస్ 132-140 సీట్లను గెలుచుకుంటుందని సర్వేలో అభిప్రాయం వ్యక్తమైంది. అదే గనుక నిజమైతే గత మూడు దశాబ్దాల్లో కాంగ్రెస్ అత్యుత్తమ ప్రదర్శన ఇదే అవుతుందని భావిస్తున్నారు. 33శాతం ఓట్లతో బిజెపి 57 నుండి 65 సీట్లు గెలుచుకుంటుందని భావిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 104సీట్లు గెలుచుకుంది. ఇక్కడ రెండు ముఖ్య విషయాలను గుర్తించాల్సి వుంది. మొదటిది, బిజెపి ఎన్నడూ కూడా రాష్ట్రంలో సొంతంగా మెజారిటీ సంపాదించుకోలేదు. కాంగ్రెస్ ఎప్పుడూ మెరుగైన ఓటు వాటాను గెలుచుకుంటోంది. రెండోది, 2019లో ఎన్నికలు జరిగిన 14మాసాల తర్వాత కాంగ్రెస్-జనతాదళ్ (సెక్యులర్) ప్రభుత్వాన్ని కూలదోసి, ఆ పార్టీల ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, ఉప ఎన్నికల్లో గెలిపించి, వివాదాస్పద పరిస్థితుల్లో బిజెపి అధికారంలోకి వచ్చింది. 2013లో బిజెపి చీలిపోయినప్పుడు మినహా గత రెండు దశాబ్దాల్లో అత్యంత అధ్వానమైన పనితీరును కనబరిచింది. జెడి(ఎస్)కు కూడా అదే పరిస్థితి ఎదురుకావచ్చునని సర్వే పేర్కొంది.



అవినీతి, అసమర్థతే బిజెపిని ఓడించనున్నాయి : సర్వే కో-ఆర్డినేటర్

ఈ ఒపీనియన్ పోల్స్ నిజమైనట్లైతే, అవినీతి, అసమర్థత అనేవి బిజెపిని పారద్రోలడానికి ప్రధాన కారణాలుగా వున్నాయనేది స్పష్టమైందని ఎదినా సర్వే కోఆర్డినేటర్ డాక్టర్ వాసు హెచ్‌వి ది వైర్‌తో వ్యాఖ్యానించారు. అదే సమయంలో మరోకోణం కూడా వుంది. కర్ణాటకలో అణచివేతక గురైన వర్గాలు అంటే దళితులు, బిసిలు కొంత కాలం నుంచి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా వున్నారు. పేదలు మరింతమంది కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటు వేస్తున్నారు. ధరల పెరుగుదల, ఇతర సమస్యలు, గత మూడు నాలుగేళ్లలో ఆర్థిక క్షీణత, కోవిడ్ అనంతర పరిణామాలు, ఈ కారణాలన్నీ ఈ ఒపీనియన్ పోల్‌లో వ్యక్తమవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా ఇందుకు దోహదపడుతున్నాయన్నారు.

రాజకీయ విశ్లేషకులు యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ, సంపన్నుల నుండి పేదల వరకు చూసినట్లైతే కాంగ్రెస్ ఓటు శాతం పిరమిడ్ తరహాలో పెరుగుతూ వస్తోంది. అదే బిజెపి విషయంలో అయితే, ఈ పిరమిడ్ తలకిందులవుతోంది. సమాజంలోని నిరుపేద వర్గాల వరకు వెళ్లినట్లైతే బిజెపికి ఓట్లు శూన్యమని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో కులమొక్కటే చర్చించదగ్గ విషయం కాదని అంటూ ప్రతి కులంలోనూ సంపన్నులు, పేదల మధ్య తేడా వుటుంది. ఉదాహరణకు లింగాయత్‌ల్లో నిరుపేదలు కాంగ్రెస్ వైపు వుంటుండగా, అగ్రవర్ణాల్లో కూడా అదే పరిస్థితి. మరోవైపు దళితులు, ముస్లిముల్లో సంపన్నులైన దళితులు, ముస్లిమ్‌లు బిజెపి వైపునకు మళ్లుతున్నారని అన్నారు. ఈ ఎన్నికల్లో సంపన్నులు, పేదలు అన్న అంశం బాగా పనికివస్తోందని, అందుకే కాంగ్రెస్ నిరుపేదలు లక్ష్యంగా పెట్టుకుని మాట్లాడుతోందని తెలిపారు.

బరిలో 2,613 మంది అభ్యర్థులు

మే 10న ఎన్నికలు జరగనున్న 224 స్థానాలకు మొత్తం 2,613 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని కర్ణాటక ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం తెలిపింది. 224 మంది బిజెపి, 223 మంది కాంగ్రెస్, 207 మంది జెడి(ఎస్), 209 మంది ఆప్, 133 మంది బిఎస్‌పి, నలుగురు సిపిఎం, ఎనిమిదిమంది జెడి(యూ), ఇద్దరు ఎన్‌పిపి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. 685 మంది రిజిస్టర్డ్ అన్ రికగ్నైజ్డ్ పొలిటికల్ పార్టీలకు(ఆర్‌యుపిపి) చెందిన వారు కాగా, 918 మంది స్వతంత్రులు బరిలో ఉన్నారు.

2న రాహుల్ పిటిషన్‌పై గుజరాత్ హైకోర్టు విచారణ

అహ్మదాబాద్ : క్రిమినల్ పరువునష్టం కేసులో తనను దోషిగా నిర్ధారించడంపై స్టే ఇవ్వడానికి సూరత్ కోర్టు తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ రాహుల్ గాంధీ పెట్టుకున్న పిటిషన్‌పై మే 2న తుది విచారణను గుజరాత్ హైకోర్టు చేపట్టనుంది. అంతకుముందు రాహుల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపిస్తూ, ఈ విచారణా క్రమంలో చాలా తీవ్రమైన కారణాలు పనిచేశాయని, ఆ కారణాలే రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించడానికి దారి తీశాయని అన్నారు. సెషన్స్ కోర్టు ఏప్రిల్ 20న జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ రాహుల్ దాఖలు చేసిన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌ను జస్టిస్ హేమంత్ ప్రచారక్ విచారణకు స్వీకరించారు. హైకోర్టు ఆ పిటిషన్‌ను అనుమతించినట్లైతే రాహుల్ ఎంపి సభ్యత్వం తిరిగి పునరుద్ధరించేందుకు మార్గం సుగమమవుతుంది.

ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం కానివ్వం : ఖర్గే

రాజ్యాంగాన్ని వక్రీకరించేందుకు, ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కర్ణాటక ఓటర్లకు పిలుపునిచ్చారు. శనివారం మాండ్యా జిల్లా మలపల్లిలో జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంతో దేశంలో మేల్కొలుపు వస్తుందని అన్నారు. ప్రతిపక్ష నేతలకు వ్యతిరేకంగా కేంద్ర ఏజెన్సీలైన సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), ఐటిలతో దాడులు చేయిస్తూ, జైలుకు పంపుతున్నారని చెప్పారు. రాహుల్‌గాంధీ, తాను పార్లమెంట్‌లో చేసిన ప్రసంగాలను బిజెపి ప్రభుత్వం తొలగించిందన్నారు. రెండేళ్ల స్వల్ప వ్యవధిలో భారీగా సంపద పెరగడంపై రాహుల్‌గాంధీ ప్రశ్నించారని, అందుకే ఆయనను లోక్‌సభ సభ్యత్వానికి అనర్హత వేటు వేశారని విమర్శించారు. గుజరాత్‌కు చెందిన బిజెపి ఎంపి నారాయణ్ కచ్చాడియా దళిత వైద్యుడిపై దాడి చేసినందుకు మూడేళ్ల జైలు శిక్ష పడినా అనర్హత వేటు వేయలేదని గుర్తు చేశారు. కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి పాలనలో ఎటువంటి అభివృద్ధి లేదని విమర్శించారు. బిజెపి నుంచి మాజీ సిఎం, మాజీ డిప్యూటీసిఎం సహా పలువురు కాంగ్రెస్‌లో చేరారని గుర్తు చేశారు.

కాంగ్రెస్ నిందలకు ప్రజలే సమాధానం చెబుతారు

కర్ణాటక ఎన్నికల ప్రచారంలో మోడీ



బీదర్ : దేశం కోసం, పేదల కోసం పనిచేసే వారిని కాంగ్రెస్ అవమానిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఉత్తర కర్ణాటకలోని బీదర్ జిల్లా హుమ్నాబాద్‌లో శనివారం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడారు. గతంలో తనను చోర్ అన్నారని, ఇటీవల లింగాయతులను దొంగలని అన్నారని చెప్పారు. గతంలో దూషించినప్పుడల్లా శిక్షించబడ్డారని, ఈ ఎన్నికల్లోనూ అది పునరావృతమవుతుందని అన్నారు. ఇప్పటివరకూ ఆ పార్టీ నేతలు 91 సార్లు తనను దూషించారని, గతంలో అంబేద్కర్‌ను, సావర్కర్‌ను దుర్భాషలాడారని చెప్పారు. ఆయన ప్రసంగంలో ఎక్కువ సమయం ఇటీవల కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే 'మోడీ ఓ విషసర్పం' అంటూ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడేందుకే కేటాయించారు. సభలో సిఎం బసవరాజ్ బొమ్మై తదితరులు పాల్గొన్నారు.

కమల్‌హాసన్ ప్రచారం?



ప్రముఖ సినీనటుడు కమల్ హాసన్‌ను కాంగ్రెస్ సంప్రదించి, కర్ణాటక ఎన్నికల్లో పార్టీ తరపున ప్రచారం చేయవలసిందిగా అభ్యర్థించింది. తమిళనాడులోని ఈరోడ్ (తూర్పు) ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఈవికెఎస్ ఇళంగోవన్‌కు మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) నాయకుడు కమల్ హాసన్ గతంలో మద్దతు పలికారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు కూడా కమల్ మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ తరపున ఎన్నికల ప్రచారంలో కమల్ సాయం తీసుకోవాలని హస్తం పార్టీ నేతలు భావిస్తున్నట్లు తెలిపారు. కమల్ ఆహ్వానాన్ని పరిశీలిస్తున్నట్లు ఎంఎన్ఎం వర్గాలు తెలిపాయి.

రామనవమి హింస కేసులో బిజెపి మాజీ ఎమ్మెల్యే అరెస్టు

పాట్నా : బీహార్‌లో రామనవమి ఊరేగింపు సందర్భంగా గత నెల 31న జరిగిన హింసకు బాధ్యుడైన బిజెపి మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్టు చేశారు. ససరాం మాజీ ఎమ్మెల్యే జవహర్ ప్రసాద్‌ను శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు. కోర్టు రెండు వారాల జ్యుడీషియల్ కస్టడీకి ఆదేశించింది. రోహ్తాన్ ఎస్‌పి బినిత్ కుమార్ ఇచ్చిన సమాచారం ప్రకారం.. ససరాంలో మతహింసకు సంబంధించిన కేసులో మాజీ ఎమ్మెల్యే ప్రసాద్‌తోపాటు 28 మందిపై రోహ్తస్‌లోని స్థానిక కోర్టు నాన్‌బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేసింది. శుక్రవారం రాత్రి ప్రసాద్‌తోపాటు మరొకరిని అరెస్టు చేశారని ఎస్‌పి తెలిపారు. ససరాంలో గత నెల 31న అల్లర్లు సృష్టించేందుకు బిజెపి ప్రయత్నించింది. కత్తులు, ఇనుపరాడ్లు పట్టుకుని ర్యాలీ చేయడంతోపాటు ముస్లిములు ఉండే ప్రాంతాల్లో రాళ్లు రువ్వి హింసకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై సిఎం నితీష్‌కుమార్ స్పందిస్తూ, హింసకు బాధ్యులైన అందరినీ పార్టీలతో సంబంధం లేకుండా పోలీసులు అరెస్టు చేస్తారని చెప్పారు. రామనవమి నాడు హింసకు బిజెపి, ఎంఐఎం కుట్ర పన్నాయని ఆయన తెలిపారు.

ఏడు పారిశ్రామిక దేశాలతో కూడిన జి-7 గ్రూపు మంత్రుల స్థాయి సమావేశం శనివారం తూర్పు జపాన్‌లోని తకసాకిలో జరిగింది. పాలనా వ్యవహారాల్లో 'కృత్రిమ మేధ' వాడకం అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో దీని వల్ల వచ్చే చిక్కులు, డిజిటల్ మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై ఈ డిజిటల్ శాఖ మంత్రుల సమావేశం కేంద్రీకరించినట్లు జపాన్ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి తకెయికి మత్సుమొటో తెలిపారు. అమెరికా, బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, ఇటలీతో కూడిన ఈ జి-7 కూటమికి ప్రస్తుతం జపాన్ అధ్యక్షత వహిస్తున్న సంగతి తెలిసిందే.

చరిత్రలో తొలిసారిగా..

ఆర్టిలరీ రెజిమెంట్‌లోకి మహిళా ఆర్మీ అధికారులు

న్యూఢిల్లీ : దేశ చరిత్రలో ఆర్టిలరీ రెజిమెంట్‌లోకి సైన్యం తొలిసారిగా ఐదుగురు మహిళా అధికారులను తీసుకున్నది. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అడకామీలో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా అధికారులు శనివారం ఆర్టిలరీ రెజిమెంట్‌లో చేరారు. ఆర్టిలరీ రెజిమెంట్‌లో చేరిన మహిళా అధికారుల్లో లెఫ్టినెంట్ మెహక్ సైనీ, లెఫ్టినెంట్ సాక్షి దూబే, లెఫ్టినెంట్ అదితి యాదవ్, లెఫ్టినెంట్ పవిత్రా మౌద్గిల్ ఉన్నారని అధికారులు తెలిపారు. ఐదుగురు మహిళా అధికారుల్లో ముగ్గురిని చైనా సరిహద్దు వెంబడి మోహరించిన యూనిట్లలో, మిగతా ఇద్దరిని పాక్ సరిహద్దుకు సమీపంలో 'సవాల్‌తో కూడుకున్న ప్రదేశాల్లో' నియమించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో పాసింగ్ పరేడ్ జరిగింది. 189 క్యాడెట్స్ శిక్షణ పొందగా.. ఇందులో భూటాన్‌కు చెందిన 29 మంది క్యాడెట్స్ ఉన్నారు. ఈ పాసింగ్ అవుట్ పరేడ్‌ను బంగ్లాదేశ్ ఆర్మీ జనరల్ ఎస్ఎం షఫీయుద్దీన్ అహ్మద్ సమీక్షించి, క్యాడెట్స్‌ను అభినందించారు.

లెఫ్టినెంట్‌గా గాల్వన్ హీరో నాయక్ దీపక్ భార్య రేఖాసింగ్ నియామకం

2020లో చోటు చేసుకున్న గాల్వన్ వ్యాలీ ఘర్షణల్లో నాయక్ దీపక్ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఆయన భార్య రేఖాసింగ్ తన భర్తను స్ఫూర్తిగా తీసుకొని ఆర్మీలో చేరారు. రేఖా సింగ్.. ఇండియన్ ఆర్మీలో లెఫ్టినెంట్‌గా నియమితులైనట్లు భారత ఆర్మీ అధికారులు శనివారం వెల్లడించారు. లఢక్‌లోని ఎల్ఎసి వద్ద రేఖా సింగ్ విధులు నిర్వర్తించనున్నారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా విక్రమ్ సింగ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) సహాయ కార్యదర్శి విక్రమ్ సింగ్ ఎన్నికయ్యారు. సిపిఎం అత్యున్నత కమిటీలో అతి పిన్న వయస్కుడిగా ఆయన నిలిచారు. ఢిల్లీలోని హరికిషన్ సింగ్ సుర్జీత్ భవన్‌లో మూడు రోజుల పాటు జరిగిన సిపిఎం కేంద్ర కమిటీ సమావేశాలు శనివారం ముగిశాయి. ఈ సమావేశాల్లో 43 ఏళ్ల విక్రమ్ సింగ్‌ను కేంద్ర కమిటీ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హెచ్‌పియులో ఎంఎస్‌సి పూర్తి చేసిన ఆయన జువాలజీలో ఎంఫిల్, పిహెచ్‌డి పూర్తి చేశారు. 2016లో యుజిసి అందించిన అత్యున్నత ఫెలోషిప్ పిడిఎఫ్ పొందారు. 2018 వరకూ ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన ఆలిండియా వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) సహాయ కార్యదర్శిగా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతేడాది కన్ననూర్‌లో జరిగిన పార్టీ అఖిల భారత మహాసభ కొత్త కేంద్ర కమిటీని ఎన్నుకున్నప్పుడు ఒకస్థానం ఖాళీగా ఉంది. ఆ స్థానాన్ని భర్తీ చేసే అధికారం కేంద్ర కమిటీకి మహాసభ ఇచ్చిన సంగతి తెలిసిందే.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఆర్మీ జవాన్లు మృతి

న్యూఢిల్లీ : జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో ఆర్మీ జవాన్లకు సంబంధించిన అంబులెన్స్.. కేరి సెక్టార్ వద్ద అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు జవాన్లు మరణించగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడినట్లు ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు. అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని ఆర్మీ ఉన్నతాధికారులు ప్రకటించారు.

'ప్రచారభేరి'పై నిర్బంధం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు, ప్రశ్నించడానికే పార్టీని పెట్టానని చెప్పున్న పవన్ కల్యాణ్ నోరు మెదకపోవడం సరికాదన్నారు. పైగా, మోడీ విధానాలకు మద్దతు తెలుపుతుండడం రాష్ట్రానికి అన్యాయం చేయడమేనని దుయ్యబట్టారు. ప్రశ్నించే గొంతులను పోలీసులతో జగన్మోహన్‌రెడ్డి అణచివేయాలని చూస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు జి.చంద్రశేఖర్, గాలి చంద్ర తదితరులు పాల్గొన్నారు. అరెస్టు చేసిన వారిని పోలీసులు ఆ తర్వాత విడుదల చేశారు.

సిపిఎం ఖండన

కడపలో సిపిఎం, సిపిఐ ప్రచార భేరి సభకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడమే కాకుండా విగ్రహానికి పూలమాల వేయడానికి వెళ్లిన నాయకులు, కార్యకర్తలపై పోలీసులు దౌర్జన్యం చేయడాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఖండించారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అధికార పార్టీ తప్ప మరెవరూ సభలు జరపకుండా అప్రకటితంగా నిషేధించడం నిరంకుశత్వానికి పరాకాష్ట అని తెలిపారు. కడపలో సిపిఎం, సిపిఐ సభ విచ్ఛిన్నానికి కారకులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

సూడాన్‌లో కొనసాగుతున్న దాడులు

ఖార్టూమ్ : శనివారం తెల్లవారు జామున సూడాన్ రాజధాని వీధుల్లో వైమానిక దాడులు, విమాన విధ్వంసక శతఘ్ని దాడులు కొనసాగాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో నల్లని దట్టమైన పొగ కమ్ముకోవడం కనిపిస్తోంది. సూడాన్‌లో పోరాటం మూడో వారంలోకి ప్రవేశించింది. 72గంటల పాటు కాల్పుల విరమణను పొడిగిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించినప్పటికీ ఖార్టూమ్, బహ్రి, ఒంబుదుర్మాన్ నగరాల్లో వైమానిక దాడులు, శతఘ్ని దాడులు కొనసాగాయి. ఇప్పటివరకు ఈ ఘర్షణల్లో వందలాదిమంది మరణించగా, వేలాదిమంది పారిపోయారు. ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికల దిశగా పరివర్తన క్రమం పట్టాలు తప్పింది. రాజధాని చుట్టుపక్కల ప్రాంతాల్లో జెట్‌లను లేదా డ్రోన్‌లను సైన్యం మోహరించింది.

కరెంట్ కట్... వాటర్ బంద్


రెజ్లర్లను పరామర్శిస్తున్న ప్రియాంకగాంధీ

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు అందులో పొందుపరిచారు. ఢిల్లీ పోలీసులు శుక్రవారం పెట్టిన రెండు కేసులతో మొత్తం ఆయనపై ఉన్న కేసుల సంఖ్య 40కి చేరింది.

ఒలింపిక్ పతక విజేత బజరంగ్ పూనియా మాట్లాడుతూ 'మాకు ఆహారం అందకుండా. నీటి సరఫరా లేకుండా చేస్తున్నారు. పవర్ కట్ చేశారు. బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆందోళన విరమించాలని ప్రభుత్వం ఈ విధంగా మాపై ఒత్తిడి తెస్తోంది. మీరు ఏమైనా చేసుకోండి.. లోపలికి ఆహారం, నీరు అనుమతించమని ఏసిపి అన్నారు. మాకు న్యాయం జరిగేవరకు మా పోరాటం కొనసాగుతుంది' అని మేము వారికి స్పష్టం చేశాం.

కక్ష సాధింపు మానుకోవాలి: ఏచూరి

న్యాయం కోసం పోరాడుతున్న రెజ్లంపై కేంద్రం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. దేశానికి గొప్ప గౌరవ ప్రతిష్టలు తెచ్చిపెట్టిన మహిళా రెజ్లర్లు వీధుల్లోకి రావడం బాధాకారమని అన్నారు. . బ్రిజ్ భూషణ్‌ను తక్షణం అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఐద్వా జాతీయ అధ్యక్షురాలు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు శ్రీమతి టీచర్ జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లను కలిసి మద్దతు ప్రకటించారు.

బ్రిజ్ భూషణ్‌ను శిక్షించాల్సిందే: కేజ్రీవాల్

దేశానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకొచ్చిన ఈ మహిళా క్రీడాకారులందరూ మన కుమార్తెలే, కాబట్టి వారు కోరుతున్నట్లుగా బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను శిక్షించాల్సిందేనని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకుంటే తప్ప అతనిపై ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని అన్నారు. జంతర్ మంతర్ వద్ద రెజ్లర్లకు మద్దతుగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో రెజ్లర్లకు అండగా నిలవాలని అన్నారు. .

రెజ్లర్లకు యావత్ దేశం అండ్ణ ప్రియాంక గాంధీ

రెజ్లర్లకు యావత్ దేశం అండగా నిలుస్తుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. శనివారం రెజ్లర్లను కలిసి వారికి తన పూర్తి మద్దతు తెలియజేశారామె. ఈ సందర్భంగా మహిళా రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫొగాట్ ఆమెకు తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రెజ్లర్లు పతకాలు గెలిచినప్పుడు మనమంతా ట్విటర్లో పోస్ట్ చేసి గర్వపడ్డాం. ఇప్పుడు అదే క్రీడాకారులు న్యాయం కోసం రోడ్డెక్కారు. వీరి సమస్యను ప్రధాని మోడీ పరిష్కరిస్తారన్న నమ్మకం నాకు లేదు.


రెజ్లర్లకు మద్దతు తెలుపుతున్న సుభాషిణి అలీ

నేను అమాయకుడిని: బ్రిజ్ భూషణ్

తాను అమాయకుడిని అని బ్రిజ్ భూషణ్ అన్నారు. మీడియాతో మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ కాపీ తనకు ఇంకా అందలేదని తెలిపారు. ఒకవేళ ఇప్పుడు నేను రాజీనామా చేస్తే, వారు (రెజ్లర్లు) చేస్తున్న ఆరోపణలు నిజమని అంగీకరించినట్లే" అవుతుందని, అందుకే రాజీనామా చేయనని ఈ ఘరానా బిజెపి ఎంపీ అన్నారు.

కర్మయోగి జగ్జీవన్‌రామ్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మీరా కుమార్

అసమానతలను రూపుమాపండి

- లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్
- కర్మయోగి బాబూ జగ్జీవన్‌రామ్ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ కోరారు. బాబూ జగ్జీవన్‌రామ్ ఆలిండియా సమతా మూమెంట్ అధ్యక్షులు శృంగారపాటి ఆనంద బాబు రచించిన 'కర్మయోగి బాబూ జగ్జీవన్ రామ్' పుస్తకాన్ని ఆమె శనివారం గుంటూరులోని ఆర్.అగ్రహారం వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె ప్రసంగిస్తూ కులాలు, మతాలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల కోసం జగ్జీవన్‌రామ్ నిరంతరం ఆలోచించే వారని తెలిపారు. ఆయన నిజంగానే ఒక కర్మయోగి అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని రాసిన పుస్తకం ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని కోరారు. కుల, మత, ఆర్థిక తారతమ్యాలు లేని రాష్ట్రంగా ఎపి అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. జగ్జీవన్‌రామ్ దేశం గర్వించదగిన నేతగా అభివర్ణించారు. సుదీర్ఘకాలం పార్లమెంటేరియన్‌గా పని చేసిన నేత ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు. మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్నో మంత్రిత్వ శాఖలను సమర్థవంతంగా పని చేశారని కొనియాడారు. అంబేద్కర్ దళితులకు చట్టాలు ప్రవేశ పెడితే, జగ్జీవన్‌రామ్ వాటికి రక్షణగా నిలిచారని తెలిపారు. టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, న్యాయవాది శ్యామూల్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ 'అదానీ' హంగామా!

- డేటా సెంటర్‌కు 3న సిఎం జగన్ శంకుస్థాపన
- హాజరు కానున్న గౌతమ్ అదానీ

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

అదానీ డేటా సెంటర్‌కు కేటాయించిన స్థలంలో సిఎం రాక నేపథ్యంలో జరుగుతున్న పనులు

విశాఖ జిల్లా మధురవాడ హిల్ నెంబర్ 4పై 'అదానీ డేటా సెంటర్' హంగామా మొదలైంది. గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో రూ.70 వేల కోట్లతో లక్షల మందికి అదానీ డేటా సెంటర్ ఉపాధి కల్పన అంటూ ప్రచారానికే పరిమితమైన విషయం తెలిసిందే. తాజాగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సర్వే నెంబర్ 409లో 130 ఎకరాల స్థలాన్ని అదానీ గ్రూపునకు అత్యంత కారుచౌకగా కట్టబెట్టింది. రూ.4 వేల కోట్ల విలువైన ఈ స్థలాన్ని కేవలం రూ.400 కోట్లకు అప్పజెప్పింది. మే 3న ఈ డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. 2012 సెప్టెంబర్ 14 నాటి జిఒ ఎంఎస్ నెంబర్ 571 ప్రకారం నోటిఫై చేసిన భూ వినియోగ విధానం ప్రకారం ప్రజాప్రయోజనాల కోసం ప్రయివేట్ ఏజెన్సీలు, సంస్థలకు లీజుకు ఇచ్చిన భూమికి సంవత్సరానికి లీజు లేదా అద్దె దాని మార్కెట్ విలువలో పది శాతం కంటే తక్కువ ఉండకూడదు. రాష్ట్ర ప్రభుత్వం అదానీ విషయంలో దీనిని ఉల్లంఘించిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైజాగ్ పోర్టులో బెర్తు తీసుకుని వ్యాపారం చేయకుండా వదిలేసి, డబ్బులు కట్టకుండా ఎగ్గొట్టిన అదానీకి వైఎస్ జగన్ హయాంలో కృష్ణపట్నం పోర్టు, విశాఖలో గంగవరం పోర్టును కట్టబెట్టారు. తాజాగా విశాఖ ఐటి హిల్ నెంబర్ 4ను అప్పగించడం చూస్తే తూర్పు తీరంలో అదానీ ఆర్థిక సామ్రాజ్య విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తోంది స్పష్టమవుతోంది.

రూ.14 వేల కోట్ల పెట్టుబడితో 34 వేల ఉద్యోగాల లక్ష్యమంటూ ప్రకటన

ఐటి గ్రోత్‌లో గేమ్ ఛేంజర్ 'డేటా సెంటర్' అంటూ వైసిపి ప్రభుత్వం ఊదరగొడుతోంది. రాబోయే 5 నుంచి 7 ఏళ్లలో పూర్తి స్థాయిలో ఈ సంస్థ నెలకొల్పబడి దీంట్లో 24,990 మందికి ప్రత్యక్షంగా, 10,610 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్తోంది. ఈ ప్రకారం విశాఖలో 'వైజాగ్ టెక్ పార్క్'ను అదానీ గ్రోత్ సెంటర్‌లో అభివృద్ధి జరగనుందని ప్రచారం చేస్తోంది. కాపులుప్పాడ భూ పరిధిలోకొచ్చే అదానీ పార్కులో ఐటి, బిజినెస్ పార్క్, స్కిల్ సెంటర్ రిక్రియేషన్ సెంటర్లను అదానీ గ్రూప్ అభివృద్ధి, 200 మెగా వాట్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని చెప్తోంది.

గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్‌లో ఒకే ఒక్కటి!

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్-2023 అనంతరం అదానీ డేటా సెంటర్ ఒక్కటే శంకుస్థాపనకు నోచుకుంటోంది. మొత్తంగా ఈ సదస్సు ద్వారా 340 ఇన్వెస్ట్‌మెంట్ ప్రతిపాదనల ద్వారా రూ.13 లక్షల కోట్లు సమకూరి ఆరు లక్షల ఉద్యోగాలు కల్పించబడతాయని రాష్ట్ర ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ఎంఒయుల్లో ప్రధానంగా 92 ఎంఒయుల విలువ రూ.11.87 లక్షల కోట్లుగా ఉంది. వాటిలో నవీన్ మిట్టల్, జిందాల్, అంబానీ సంస్థల భారీ పెట్టుబడులూ ఉన్నాయి. అదానీ డేటా సెంటర్ తప్ప, మిగిలినవి ప్రస్తుతం కాగితాలకే పరిమితం అయ్యాయి. రూ.5 కోట్ల నుంచి రూ.50 కోట్ల మేర చిన్న, కుటీర పరిశ్రమలకు ఏర్పాటుకు సైతం ఎంఒయుల్లో ఉన్నాయి. వీటిల్లో ఉపాధి అవకాశాలు కూడా అధికమే. ఈ పరిశ్రమల గురించి ప్రభుత్వం పట్టించుకున్నట్లు ఎక్కడా కనిపించడం లేదు. అదానీ సెంటర్ ఆచరణ సాధ్యమయ్యే సరికి ఐదేళ్లకుపైనే పట్టనుంది. ఈలోగా ఏ రాజకీయ అనిశ్చితి రాదన్న గ్యారెంటీ ఏమిటని, గతంలో చంద్రబాబు 2019లో అధికారం కోల్పోయాక వైఎస్ జగన్ అధికారానికి వచ్చి అదానీ డేటా సెంటర్‌ను రద్దు చేయడాన్ని, ఆ తర్వాత మళ్లీ వేరేచోట అనుమతి ఇవ్వడాన్ని విశాఖవాసులు గుర్తు చేసుకుంటున్నారు.

శ్రీకాకుళంలోని పాత్రునివలస వద్ద టిడ్కో ఇళ్లను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

జూన్ నాటికి లక్ష టిడ్కో ఇళ్లు పంపిణీ

- మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఈ ఏడాది జూన్ నాటికి లక్ష టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందనిమున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శ్రీకాకుళంలోని పాత్రునివలస వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాన్ని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 పట్టణాల్లో 50 వేల ఇళ్లను పేదలకు నిర్మించి ఇచ్చామని తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి లక్ష, డిసెంబర్ నాటికి 2,63,000 ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తామన్నారు. రాష్ట్రంలో 14 ఏళ్లపాటు పాలన సాగించిన చంద్రబాబు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని, అటువంటి వ్యక్తి ఇప్పుడు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరినా ప్రజలు విశ్వసించరన్నారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ పేదల ఇళ్ల కోసం చంద్రబాబు రూపాయి ఖర్చు చేసి ఒక్క ఎకరా భూమి ఎక్కడైనా కొన్నారా? అని ప్రశ్నించారు. శ్రీకాకుళంలో పేదలకు ఇళ్లు నిర్మించాలనుకున్న స్థలాన్ని పార్టీ కార్యాలయం కోసం లాక్కున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, టిడ్కో ఎండి శ్రీధర్, నగర పాలక సంస్థ కమిషనర్ ఒబులేష్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

బిసిల సమస్యలపై త్వరలో మ్యానిఫెస్టో : అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రాష్ట్రంలో బలహీన వర్గాలందరికీ అండగా నిలిచేది టిడిపియేనని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు అన్నారు. బిసిల సమస్యలపై త్వరలో మ్యానిఫెస్టో విడుదల చేస్తామని తెలిపారు. కాకినాడలోని సూర్య కళా మందిర్‌లో మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అధ్యక్షతన ఐక్య కార్యాచరణ సమితి రౌండ్ టేబుల్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. నాలుగేళ్లలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీకు వైసిపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. బిసి కార్పొరేషన్లకు చెందిన సుమారు రూ.200 కోట్ల నిధులను పక్కదారికి మళ్ళించారని ఆరోపించారు. గతంలో బిసిలకు 34 శాతం రిజర్వేషన్ ఉంటే ప్రస్తుతం జగన్ ప్రభుత్వం 24 శాతానికి తగ్గించిందని తెలిపారు. మాజీ మంత్రులు యనమల రామకృష్ణుడు, అయ్యన్న పాత్రుడు మాట్లాడారు. అనంతరం సమావేశంలో సమగ్ర జన గణన జరగాలని, కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని, బిసి సబ్ ప్లాన్ నిధులను తిరిగి ఇవ్వాలని, రిజర్వేషన్లను 34 శాతం కల్పించాలని, నామినేటెడ్ పదవుల్లో బిసిలకు తొలి ప్రాధాన్యత వంటి పలు తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో టిడిపి నేతలు కిమిడి కళా వెంకట్రావు, రెడ్డి సుబ్రమణ్యం, కెఎస్.జవహర్, వనమాడి వెంకటేశ్వరరావు, దువ్వారపు రామారావు, బండారు సత్యనారాయణ మూర్తి, జ్యోతుల నవీన్ కుమార్, నిమ్మకాయల చినరాజప్ప, చిక్కాల రామచంద్రరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇద్దరు మృతి

ప్రజాశక్తి- గుత్తి , కళ్యాణదుర్గం

అనంతపురం జిల్లాలో విద్యాదాఘాతానికి ఇద్దరు మరణించారు. శుక్రవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షానికి విద్యుత్ తీగలు తెగిపడటంతో ఆ ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు...

అనంతపురం జిల్లా గుత్తి మండల పరిధిలోని తురకపల్లి గ్రామానికి చెందిన చాకలి బాలు (30) వ్యవసాయంతో పాటు పాడి ఆవులను పోషిస్తూ జీవనం గడుపుతున్నారు. ఇంటి వద్ద ఉన్న పశువులను పాకలో కట్టేసేందుకు శనివారం తెల్లవారుజామున ఇంటి నుంచి బయలుదేరారు. శుక్రవారం అర్ధరాత్రి కురిసిన వర్షానికి ఆలయ సమీపంలో తెగిపడిన విద్యుత్ తీగను పక్కకు జరిపే క్రమంలో ఆయన విద్యుదాఘాతానికి గురయ్యారు. స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించగా..అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. కళ్యాణదుర్గం పట్టణం రాచప్పకుంట వీధిలో నరసింహులు, భానుప్రియ (32) దంపతులు నివసిస్తున్నారు. ఈదురుగాలులకు వారి ఇంటి సమీపంలో విద్యుత్ తీగ తెగిపడింది. మిద్దెపై నుంచి పడుతున్న వర్షపు నీటిని పట్టుకునేందుకు ఇంటి నుంచి భానుప్రియ బయటకు వచ్చారు. తెగిపడిన విద్యుత్ తీగ కాలికి తగలడంతో ఆమె అక్కడికక్కడే మరణించారు. శనివారం ఉదయం తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా ఇళ్లు శుభ్రం చేద్దామనుకున్న సమయంలో ఆమె ఇలా మృతి చెందడటంతో భర్త కన్నీరుమున్నీరుగా విలపించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముస్లిములకు రిజర్వేషన్లు రద్దు చేస్తామనడం దుర్మార్గం

- అంబేద్కర్ సర్కిల్ వద్ద ధర్నాలో అఖిలపక్ష నాయకులు

ప్రజాశక్తి-కడప అర్బన్

ధర్నాలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

ముస్లిములకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనడం దుర్మార్గమని అఖిలపక్ష కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప ఆర్‌టిసి బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ సర్కిల్‌లో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముస్లిములకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని, వారి ఓట్లు మాకు అవసరం లేదని తెలంగాణలో జరిగిన ఓ బహిరంగ సభలో అమిత్ షా వ్యాఖ్యానించడం లౌకిక ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఈ అహంకార పూరిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలిపారు. మైనారిటీల రిజర్వేషన్లను ఎస్‌సి, ఎస్‌టిలకు కల్పిస్తామని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో మనువాదాన్ని అమలు చేయడానికి ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కుట్ర పన్నుతోందన్నారు. దళితులు, ముస్లిములపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. బిజెపియేతర పార్టీలతో కలిసి దాడులను ఎదుర్కొంటామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్, టిడిపి నాయకులు లక్ష్మిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల పోరాటానికి దిగొచ్చిన అధికారులు

- నెల రోజుల్లో పట్టాలు ఇస్తామని హామీ

ప్రజాశక్తి-వేపాడ (విజయనగరం జిల్లా)

గిరిజనులతో చర్చిస్తున్న డిఆర్‌ఒ ఎం.గణపతిరావు

విజయనగరం జిల్లా వేపాడ మండలం కొండగంగుపూడి పంచాయతీ పరిధిలో సాగు భూములకు పట్టాలివ్వాలని గిరిజనులు చేస్తోన్న పోరాటానికి శనివారం రెవెన్యూ అధికారులు దిగొచ్చారు. రెండు రోజులుగా సిపిఎం, ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన గిరిజనులు తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి అక్కడే వంటా వార్పు చేశారు. శుక్రవారం రాత్రి కూడా అక్కడే నిద్రించారు. సర్వే చేసి సిద్ధంగా ఉన్న తమ పట్టాలను ఎందుకు ఇవ్వడం లేదని అధికారులను ప్రశ్నించారు. జిల్లా అధికారులు వచ్చి సమస్యను పరిష్కరించాలని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్, పోలీసులు పలు దపాలుగా నాయకులు, గిరిజనులతో చర్చించినా ఫలితం లేకుండా పోయింది. సమస్య పరిష్కరించనిదే ఇక్కడ నుంచి కదలబోమని గిరిజనులు తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో డిఆర్ఒ గణపతిరావు మధ్యాహ్నం అక్కడికి చేరుకొని రైతు సంఘం నాయకులతో చర్చించారు. నెల రోజుల్లో పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా చల్లా జగన్ మాట్లాడుతూ.. తాత తండ్రుల నుంచి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు లేకపోవడంతో సాగుదారులకు గత ఏడాది జూన్ 30న తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారని తెలిపారు. దీంతో రెవెన్యూ సిబ్బంది సాగు భూములకు సర్వే నిర్వహించి పట్టాలు తయారు చేశారన్నారు. ఆ పట్టాలను నేటికీ పంపిణీ చేయకపోవడం దారుణమన్నారు. దీంతో మరోసారి ఆందోళన చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాడి అప్పారావు, కెజిపూడి సర్పంచ్ గలారి బంగాయ్య, గిరిజన సంఘం నాయకులు సుగురు గంగులు, సార వెంకట్రావు, చేపల బైరాగి, కంబాల బంగారయ్య, రాజబాబు, అప్పలకొండ, కేదాటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్సిటీ విసి భార్య మృతి

- రోడ్డు ప్రమాదంలో భర్తకు, డ్రైవర్‌కు తీవ్రగాయాలు

ప్రజాశక్తి - ఉంగుటూరు (ఏలూరు జిల్లా)

వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ దంపతులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. విసి భార్య మరణించారు. విసి పరిస్థితి విషమంగా ఉంది. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలు వద్ద జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుంటూరు జిల్లాకు చెందిన తోలేటి జానకీరామ్ పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం వెంట్రామన్నగూడెంలోని వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం విసిగా పనిచేస్తున్నారు. భార్య ఉషశ్రీ(54)తో కలిసి తాడేపల్లిగూడెంలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో కడప జిల్లా అనంతరాజుపేటలో శుక్రవారం జరిగిన ఓ ప్రభుత్వ కార్యక్రమానికి భార్యభర్తలు వెళ్లారు. అర్ధరాత్రి తిరుగు ప్రయాణమయ్యారు. చేబ్రోలు రైల్వే స్టేషన్ సమీపంలోకి రాగానే కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీ కొట్టారు. ఉషశ్రీ, జానకీరామ్, కారు డ్రైవర్ శ్రీనుప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి వారిని తాడేపల్లిగూడెం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఉషశ్రీ పరిస్థితి విషమంగా ఉండటతో మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. జానకీరామ్ పరిస్థితి విషమంగా ఉంది.పోస్టుమార్టం అనంతరం ఉషశ్రీ మృతదేహాన్ని ఆమె స్వస్థలం గుంటూరుకు తరలించారు. డ్రైవర్ నిద్రమత్తే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వచ్చే నెలలో కొడుకు వివాహం.. అంతలోనే విషాదం

జానకీరామ్ కుమారుడి వివాహం వచ్చేనెలలో జరగనుంది. ఈ తరుణంలో అనుకోని ప్రమాదం ఆ కుటుంబంలో తీరని విషాదం నింపింది. చికిత్స పొందుతున్న విసిని పలువురు మంత్రులు, అధికారులు ఆస్పత్రిలో పరామర్శించారు.

బైజూస్ పై ఇడి దాడులు

- రవీంద్రన్ నివాసం, ఆఫీసుల్లో సోదాలు

న్యూఢిల్లీ : ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ విదేశీ నిధులు ఉల్లంఘనలకు పాల్పడిందనే ఆరోపణల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఆ సంస్థపై దాడులు ప్రారంభించింది. బైజూస్ వ్యవస్థాపకులు రవీంద్రన్ బైజు, ఆయన కంపెనీ థింక్ అండ్ లెర్న్ కార్యాలయాల్లో ఫెమా చట్టం కింద శనివారం అధికారులు సోదాలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ స్టార్టప్ పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడులు అందుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో కేసు నమోదు చేసి ఇడి దర్యాప్తు చేస్తోంది. మొత్తంగా రవీంద్రన్‌కు సంబంధించిన మూడు ప్రాంతాల్లో సోదాలు చేసింది. ఈ తనిఖీల్లో పలు డాక్యుమెంట్లు, డిజిటల్ డేటాను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బైజూస్ 2011 నుంచి 2023 మధ్య దాదాపు రూ.28 వేల కోట్ల విలువైన విదేశీ పెట్టుబడులు అందుకుందని తమ తనిఖీల్లో తేలిందని ఇడి వర్గాలు పేర్కొన్నాయి. ఇదే సమయంలో పెట్టుబడుల పేరుతో రూ.9,754 కోట్ల నిధులను విదేశాలకు బదిలీ చేసినట్లు తెలిపింది. ఇందులో అవకతవకలు జరిగాయని ఇడి వర్గాలు పేర్కొన్నాయి. 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి ఈ కంపెనీ ఆర్థిక లావాదేవీలను వెల్లడించలేదని, ఖాతాలను ఆడిటింగ్ చేయించలేదని తెలిపాయి. దీనిపై పలుమార్లు రవీంద్రన్‌కు నోటీసులు జారీ చేసినప్పటికీ ఆయన విచారణకు హాజరు కాలేదని ఇడి వర్గాలు తెలిపాయి.

మూడురోజుల పాటు వర్షాలు

- నేలవాలిన అరటి, మామిడి
- తెలంగాణలో పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు

ప్రజాశక్తి - యంత్రాంగం

అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు చెముడులంకలో ఈదురుగాలులకు కూలిన అరటి

ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలుగు రాష్ట్రాలో శనివారం మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. రాబోవు మూడురోజులు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి పేర్కొంది. గంటకు 40-50కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణలోని పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. అకాశం మేఘావృతమై ఒక్కసారిగా వర్షం కురవడంతో ధాన్యం తడవకుండా పట్టలు కప్పేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలంలోని ప్రధాన రహదారుల వెంబడి కాలువ గట్లు, చేనుగట్లపై ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. ఆలమూరులో ఉద్యాన పంటలు, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లింది. పశ్చిమగోదారి జిల్లా, ఏలూరులో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడ్డాయి. అనంతపురం జిల్లాలో గుత్తిలో మామిడి కాయలు నేలవాలాయి. శింగనమల మండలం ఉల్లికల్లు గ్రామంలో పిడుగుపాటుకు మూడు గడ్డివాములు దగ్ధం అయ్యాయి. బాపట్ల జిల్లా పంగులూరు మండల పరిసర ప్రాంతాల్లో మిర్చి దెబ్బతిన్నది.

తెలంగాణలోని ఆదిలాబాద్, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్‌భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్, నారాయణ్‌పేట, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్‌లోని కళాసీగూడలో డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణం కోసం రోడ్డు తవ్విన గుంతలో పడి మౌనిక (11) నాలాలోకి జారిపోయారు. వరద ప్రవాహానికి కొట్టుకుపోయారు. అరకిలోమీటర్ దూరంలో చిన్నారి మృతదేహాన్ని డిఆర్ఎఫ్ సిబ్బంది గుర్తించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన బేగంపేట సర్కిల్ ఎఇ, వర్క్ ఇన్‌స్పెక్టర్లను జిహెచ్‌ఎంసి కమిషనర్ సస్పెండ్ చేశారు.

బంగారం ధరల్లో రూ.220 తగ్గుదల

న్యూఢిల్లీ : బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది. శనివారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారంపై రూ.220 తగ్గి రూ.60,820గా పలికినట్లు గోల్డ్ రిటర్న్ వెబ్‌సైట్ తెలిపింది. కిలో వెండి ధర యథాతథంగా రూ.76,200గా నమోదయ్యింది. 22 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన బంగారంపై రూ.200 తగ్గి రూ.55,750గా పలికింది.

వ్యవసాయ ఎంఎస్‌ఎంఇలకు మాస్టర్‌కార్డ్ మద్దతు

న్యూఢిల్లీ : రైతు ఉత్పత్తి సంస్థ (ఎఫ్‌పిఒ)లకు, వ్యవసాయ ఎంఎస్‌ఎంఇలకు మద్దతునివ్వడానికి అగ్రిటెక్ వేదిక ఫామ్ పాస్ ద్వారా డిజిటల్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పరిష్కారాన్ని అందించడానికి ఎంవన్ఎక్స్చేంజీతో కలిసి పని చేయనున్నట్లు మాస్టర్‌కార్డ్ ప్రకటించింది. క్రెడిట్, వర్కింగ్ క్యాపిటల్‌కు సులభ యాక్సెస్ పొందేలా చేయడంతో పాటుగా, రైతులు, ఎఫ్‌పిఒలు నేరుగా కొనుగోలుదారులతో అనుసంధానం అవ్వడానికి, వారి ఉత్పత్తులకు ఉత్తమమైన ధరను చర్చించడానికి, చెల్లింపులు చేయడానికి, తక్షణమే చెల్లింపులు స్వీకరించడానికి మద్దతును ఇవ్వనున్నట్లు తెలిపింది. ఫామ్ పాస్ అనేది మాస్టర్ కార్డ్ విస్తృత కమ్యూనిటీ పాస్ ప్లాట్ ఫామ్‌లో ఓ భాగం.

కోఆర్డినేటర్ పదవి నుంచి తప్పుకున్న బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసిపి అధిష్టానానికి షాక్ ఇచ్చారు. మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. చిత్తూరు, నెల్లూరు, వైఎస్ఆర్ జిల్లాల కోఆర్డినేటర్ పదవి నుంచి ఆయన తప్పుకున్నారు. జిల్లాలోనూ.నియోజకవర్గంలోనే పరిమితం కావాలనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కోఆర్డినేటర్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు పార్టీ నేతలతో ఆయన చెప్పారు. ఈ పదవి నుంచి ఆయన తప్పుకోవడానికి అనేక కారణాలున్నాయంటు పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. కేబినెట్ విస్తరణలో ఆయనను తప్పించిన సంగతి తెలిసిందే.. అప్పటి నుంచే బాలినేని అధిష్టానంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

'మార్గదర్శి'పై మళ్లీ దాడులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా పలు నగరాల్లోని 37 మార్గదర్శి చిట్‌ఫండ్ బ్రాంచులపై క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్ (సిఐడి) శనివారం దాడులు నిర్వహించింది. ఈ మేరకు సిఐడి అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎన్ సంజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

జెవి కిట్లు బాగోకపోతే ఫొటో పంపండి

- ప్రవీణ్ ప్రకాష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వచ్చే విద్యాసంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందించే జెవికె కిట్లు బాగోకపోతే తనకు వాట్సాప్ చేయాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు. జెవికె అందిన తరువాత నాణ్యత విషయంలో అసంతృప్తి చెందితే ఫొటో తీసి తన నెంబరు (9013133636)కు వాట్సాప్‌లో వివరాలు పంపాలన్నారు. 14417 టోల్‌ఫ్రీ నెంబరు ద్వారా కూడా ఫిర్యాదు చేయొచ్చన్నారు. జెవికె కిట్లు అందించే ఎక్స్‌ఓ కంపెనీకి చెందిన బ్యాగులు, బూట్లను ఢిల్లీలోని తయారీ కేంద్రంలో శనివారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే కిట్లలోని అన్ని వస్తువులూ నాణ్యతతో ఉండాలని చెప్పారు. గతేడాది పంపిణీ చేసిన బ్యాగుల్లో సైజులు, జిప్పులు పాడయ్యాయని, పుస్తకాల బరువును బ్యాగు తట్టుకోలేకపోయాయని తెలిపారు. ఏ వస్తువైనా నాణ్యత లోపిస్తే సంబంధిత తయారీ కంపెనీని దేశంలోనే అన్ని రాష్ట్రాలతోపాటు ప్రపంచంలోని ప్రముఖ సంస్థలకు లేఖ రాసి బ్లాక్‌లిస్ట్‌లో చేర్పిస్తానని హెచ్చరించారు.

ఎపి భవిష్యత్ ఎజెండా కావాలి : ప్రొఫెషనల్ ఫోరం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి భవిష్యత్ అనేది రాజకీయ పార్టీల ఎజెండాగా మారాలని ప్రొఫెషనల్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు. ఎపి ప్రొఫెషనల్ పోరం ఆధ్వర్యాన గాంధీనగర్లో సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి సామాజికవేత్త టి.లక్ష్మీనారాయణ, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు ఆంజనేయులు, ప్రొఫెషనల్ ఫోరం నాయకలు నేతి పరమేశ్వరరావు బి.నగేష్, రాజశేఖర్, సుబ్రహ్మణ్యం, జోసెఫ్ తదితరులు హాజరై మాట్లాడారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామన్న బిజెపి ఇప్పటి వరకూ ఇవ్వలేదని, తొమ్మిదేళ్లు దాటిపోతోందని అన్నారు. రాష్ట్ర భవిష్యత్ గురించి వైసిపి, టిడిపి, జనసేన వంటి పార్టీలు పట్టించుకోవడం లేదని తెలిపారు. కీలకమైన రాజధాని అంశాన్ని వివాదాస్పదం చేశారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు ఇటీవల మోడీ విజన్‌ను సమర్థిస్తున్నట్లు ప్రకటించారని, అసలు మోడీ విజన్ ఏమిటో చంద్రబాబు చెప్పాలని ప్రశ్నించారు. నోరెత్తితే కేసులు పెడుతున్నారని, లౌకిక వ్యవస్థను దెబ్బతీస్తున్నారని తెలిపారు. దేశంలో ఉన్న ఆస్తులనే అమ్మేస్తున్న మోడీకి రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతీయ పార్టీలూ వంతపాడటం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. స్మార్ట్ సిటీల పేరుతో పట్టణ ప్రాంతాల్లో పన్నుల భారాలు పెంచుతున్నారని విమర్శించారు.

రాష్ట్రంలో నత్తనడకన 'జల్‌జీవన్' పనులు

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌సింగ్ పటేల్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 'జల్‌జీవన్' కింద చేస్తున్న పనులు నత్తనడకన సాగుతున్నాయని కేంద్ర మంత్రి ప్రహ్లాద్‌సింగ్ పటేల్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా కింద నిధులను కేటాయించడం లేదన్నారు. విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కృష్ణా జిల్లా తిరువూరు నియోజకవర్గంలో సిలికా కాలుష్యంతో గిరిజనులు కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. సిలికా ఫ్లోరైడ్ కాలుష్యాన్ని అరికట్టాలంటే రాష్ట్రంలో జలజీవన్ మిషన్ పనులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తిచేయాలని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ప్రపంచంలో పండే తృణ ధాన్యాల్లో 40 శాతం మన దేశం ఉత్పత్తి చేస్తోందన్నారు.

మీ కోసం

పెనానికి పట్టిన జిడ్డు వదలాలంటే దానిని రెండు మూడు గంటలపాటు వేడినీళ్లలో ఉంచి తర్వాత నిమ్మచెక్కతో రుద్దాలి.

జీవనసౌరభం

కెరటాన్ని ఆదర్శంగా తీసుకో.. లేచి పడుతున్నందుకు కాదు.. పడి లేస్తున్నందుకు.

నక్క- బజ్జీల ముసలమ్మ

అడవిలో ఓ నక్క ఉండేది. రోజూ దానికి మాంసం తిని విసుగు పుట్టింది. మనుషులు తినే ఆహారం తినాలపించింది. అడవికి సమీపంలో ఉన్న పల్లెను చేరింది. బజార్లు కలియ తిరిగింది. ఒక వాడకట్టులో బజ్జీలు చేస్తున్న ముసలమ్మ కనిపించింది. దగ్గరికి పోతున్న కొద్దీ ఘుమఘుమమని బజ్జీలు వాసన రాసాగింది. బజ్జీలను ఎలా తినాలా అని ఆలోచిస్తూ కొట్టు ఎదుట కూర్చొని ఉంది. ఇంతలో బజ్జీలు చేసే ముసలమ్మ దాహం వేసి మంచినీళ్ళు తాగడానికి లోపలికి వెళ్ళింది. అదను చూసిన నక్క బజ్జీలు ఉన్న బుట్ట దగ్గరికి వెళ్ళింది. వేడి వేడిగా ఉన్న నాలుగు బజ్జీలు తీసుకుని పరుగెత్తింది. దూరంగా వెళ్లి ఓ చెట్టు కింద కూర్చొని తిన సాగింది. మిరపకాయలో గింజలు తీసి, మసాలా పెట్టి చేసిన బజ్జీలు చాలా కమ్మగా అనిపించాయి.

ఇక అప్పటినుంచి ప్రతిరోజు ముసలమ్మ బజ్జీలు చేసే సమయానికి నక్క వచ్చేది. ముసలమ్మ లేని సమయంలో బజ్జీలు ఎత్తుకుపోయేది. ఇలా నాలుగైదు రోజుల తర్వాత ముసలమ్మ గమనించింది. నక్కకు బుద్ధి చెప్పాలనుకుంది.

ఒక రోజున కొన్ని మిరపకాయల్లో గింజలు తీయకుండానే వాటి నిండా చింత గింజలు, ఇసుక నింపింది. వాటిని నక్క కోసం వదిలి లోపలికి వెళ్లింది. వాటిని నక్క ఎత్తుకెళ్లి తినసాగింది. తింటుంటే రాళ్లు కరుచుకుని, నోరు మరింత కారం వేసింది. వెంటనే కడుపులో మంట వచ్చి ఇబ్బంది పడింది. ఎన్ని మంచినీళ్లు తాగినా తగ్గలేదు. 'వామ్మో! ఇవి ఇకనుంచి తినకూడదు. మనుషులు తినే తిండి ఎప్పుడూ ఒకేలా ఉండదు. అడవిలో ఆహారమే మేలు' అనుకొంది నక్క. ఇంకెప్పుడూ ముసలమ్మ ఇంటి వైపు రాలేదు.

– కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, 94415 61655



దారి చూపండి

చిన్నారులూ, బయట ఉన్న పిల్లికి బాగా ఆకలిగా ఉంది. లోపల ఉన్న చేపను తినేందుకు దారి చూపరూ!

నేను గీసిన బొమ్మ

నడిపల్లి అన్విత,
5వ తరగతి,
డాన్ బాస్కో స్కూలు,
నర్సీపట్నం,
అనకాపల్లి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కొబ్బరి చిప్పలతో కళాఖండాలు

తమిళనాడు కన్యాకుమారి తీరప్రాంతంలో నివసించే అరొకియ అన్నెట్ భర్త 2014 చనిపోయాడు. అతని మరణం ఆ కుటుంబాన్ని కష్టాల్లోకి నెట్టేసింది. ఇద్దరు బిడ్డలను పోషించుకునేందుకు అన్నెట్ భవన నిర్మాణరంగ పనికి వెళ్లేది. రోజుకు రూ.100 జీతంతో ఒక పూట తిని రెండో పూట పస్తులు పడుకున్న పరిస్థితుల్లో ఉదయం, సాయంత్రం వేళ వీధి చివరల్లో నిలబడి ఇడ్లీ, అట్లు వేసి అమ్మేది. ఈ జీవితం ఆమె ఊహించనిది. ఎన్నో కష్టాలు.. ఐదేళ్లపాటు దుర్భర జీవితం గడిపింది ఆ కుటుంబం. అప్పుడే జియా క్రూజ్ నిర్వహిస్తున్న కొబ్బరి చిప్పల కళాఖండాల పరిశ్రమ గురించి ఆమెకు తెలిసింది. అక్కడ తనలా మరెంతోమంది మహిళలు ఉపాధి పొందడం చూసింది. క్షణం ఆలస్యం చేయకుండా తాను కూడా వారిలో సభ్యురాలైంది.

'ఇక్కడికి వచ్చాక నేను మంచి ఆదాయాన్ని పొందుతున్నాను. గౌరవప్రదంగా జీవిస్తున్నాను. ఈ కళలో నాకు ఏ అనుభవం లేదు. అయినా నెలకు రూ.4 వేల సంపాదిస్తున్నాను. ఇప్పుడు నా ఇద్దరు పిల్లలు కాలేజీకి వెళుతున్నారు' అంటూ సంతోషంగా చెబుతోంది అన్నెట్.

అన్నెట్ మాదిరే అక్కడ ఓ 25 మంది మహిళలకు ఉపాధి చూపుతున్న జియో క్రూజ్ తాతముత్తాతల నుంచి ఈ కళా వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. మొదట జియో తాత తాబేలు మొప్పలతో కళాఖండాలు తయారు చేసేవారు. 1972లో వాటిపై నిషేధం విధించడంతో సముద్ర గవ్వలతో తయారు చేయడం ప్రారంభించారు. తాత చేస్తున్న పనిని చూస్తూ పెరిగిన జియో ఆ కళను మరింత మెరుగుపరిచారు. తన నైపుణ్యాన్ని మరింత పదునుబెట్టి 'ఎస్వి హ్యాండ్‌క్రాఫ్ట్' పేరుతో

కొబ్బరి చిప్పలతో విభిన్న కళాఖండాలు చేయడం ప్రారంభించారు. తనతో పాటు ఆర్థికంగా కుదేలైన కుటుంబాల మహిళలకు కూడా ఆ కళలో శిక్షణ ఇచ్చారు. కొబ్బరి చిప్పలతో సాధారణంగా చేసే టీ కప్పులు, జ్యూస్ గ్లాసులు, చెంచాలు వంటివే కాక చెవి దిద్దులు, నెక్లెస్‌లు, నగల బాక్సులు, సబ్బు పెట్టెలు, పచ్చడి జాడీలు వంటివన్నీ తయారుచేస్తూ … 46 ఏళ్లుగా ఈ వృత్తిని కొనసాగిస్తున్నారు.

'మా ప్రాంతంలో చాలా కుటుంబాల్లో పురుషులు మద్యానికి బానిసలు. దీంతో వారి కుటుంబాలు ఎప్పుడూ ఆర్థికంగా కుదేలై ఉంటాయి. ఆ కుటుంబాలు, గౌరవంగా జీవించాలన్నా, పిల్లలు చదువుకోవాలన్నా ఆ మహిళలకు ఆర్థిక చేయూతనివ్వాలి. అందులో భాగంగానే ఆసక్తి ఉన్న మహిళలను ఈ కళలో శిక్షణ ఇవ్వడం ప్రారంభించాను. ఈ ప్రాంతం



సముద్ర గవ్వలు, కొబ్బరి చిప్పల కళాఖండాలకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడి ప్రజల్లో చాలామంది తరతరాలుగా కొబ్బరిచిప్పలపై ఆధారపడే జీవనం సాగిస్తున్నారు. ఆ పురాతన కళను ప్రోత్సహిస్తూ.. పునరుద్ధరించాలన్న లక్ష్యంతోనే ఈ కుటీర పరిశ్రమ పనిచేస్తుంద'ని చెబుతున్నారు జియో.

ఇలా తయారు చేస్తారు …

సేకరించిన కొబ్బరి చిప్పలను సగానికి పైగా కత్తిరిస్తారు. దళసరిగా ఉన్న పైభాగం నగల తయారీకి అనుకూలంగా ఉంటుంది. అడుగు భాగంతో వంట సామగ్రిని తయారుచేస్తారు. మొత్తం కళాఖండాలన్నీ సాంప్రదాయ పద్ధతిలోనే చేస్తారు. కృత్రిమ రంగులు, డిజైన్లు వంటివేవీ వినియోగించరు.

కళాకృతులు తయారుచేసేటప్పుడు వ్యర్థంగా మిగిలిపోయే భాగాలతో కూడా ఆభరణాలు తయారుచేస్తారు. మొత్తం కొబ్బరిచిప్పతో నాలుగు రోజుల వ్యవధిలో టీ కప్పును తయారుచేస్తున్నారు. ఒక నగ తయారీకి మూడు వారాల సమయం పడుతుంది. డిజైన్ బట్టి కొబ్బరి చిప్పలు, సమయం మారుతుంటాయి. ఒక్కో కప్పు రూ.25, వంటసామగ్రి రూ.250 ధర పలుకుతుంది. ఆభరణాల ధర రూ.50 నుండి రూ.2500 వరకు పడుతుంది.

దేశ, విదేశాలకు ..

జియో, అతని మహిళా సైన్యం తయారుచేసిన ఈ ఉత్పత్తులు బెంగుళూరు, చెన్నయ్, కోయంబత్తూర్, మదురై, తిరుచ్చి, ఢిల్లీలోనే కాక జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలకు కూడా ఎగుమతి అవుతున్నాయి.

అవార్డులు, ప్రశంసలు..

కళాకారుడిగా జియో చేస్తున్న కృషికి అవార్డులు, ప్రశంసలు క్యూకట్టాయి. తమిళనాడు ప్రభుత్వం నుండి 2000లో యుటిలిటీ అవార్డు, 2014లో కళై చెమ్మాల్ అవార్డు, 2006లో హర్యానా ప్రభుత్వం నుండి కళాశ్రీ అవార్డుతో పాటు ఉత్తమ వృత్తికళాకారుడిగా 2016లో జాతీయ అవార్డు కూడా అందుకున్నారు.

నష్టపోయినా విడిచిపెట్టలేదు..

'కోవిడ్ కాలంలో ఎన్నో ఇబ్బందులు పడ్డాను. ఉత్పత్తులు అమ్ముడుపోక రూ.20 లక్షల నష్టం వచ్చింది. ఇప్పటికీ రూ.15 లక్షల అప్పు అలాగే ఉంది. నెలకు రూ.40 వేల ఇఎంఐ కట్టాలి. నా నెల జీతంతో అది సమానం. ఈ పరిస్థితుల్లో పరిశ్రమనే నమ్ముకున్న మహిళలకు నెలవారీ జీతాలు ఇవ్వాలని పార్ట్ టైమ్ జాబ్ చేస్తున్నాను. ఈ పనిలో ఎక్కువ లాభాలు రావు. అయినా కళపై ఉన్న మక్కువతో దీన్ని విడిచిపెట్టకుండా చేస్తున్నాను. నేనున్నంత వరకు ఇదే నా వ్యాపకం.. నా తరువాత ఈ మహిళలే దీని వారసులు.. కొబ్బరి చిప్పల కళాకృతులకు ఆదరణ ఉన్నంత కాలం మా ప్రాంతంలో ఈ కళ అంతరించిపోకుండా ఉండాలని కోరుకుంటున్నాను' అంటున్న జియో కళాకారుడిగా ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయండి

- డివైఎఫ్ఐ చర్చావేదికలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు
- వయోపరిమితి 47కు పెంచాలని డిమాండ్

చర్చా వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఖాళీ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జాబ్‌కేలండరు ప్రకటించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. మెగా డిఎస్‌సి, గ్రూప్–2 నోటిఫికేషన్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యాన చర్చా వేదిక శనివారం విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మణరావు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 2.35 లక్షల పోస్టులను ఒకేసారి భర్తీ చేస్తామని, ప్రతియేటా జాబ్ కేలండరు విడుదల చేస్తామని ఎన్నికల సమయంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. సిఎం అయ్యాక ఇప్పటి వరకు కేవలం 10,134 పోస్టులతో మాత్రమే జాబ్ కేలండరు ఇచ్చారని గుర్తుచేశారు. 15 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా.. ఇప్పటి వరకు ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. గ్రూప్–1, 2, 3, 4 పోస్టులు సుమారు 30 వేలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. జూనియర్ లెక్చరర్లు, లైబ్రరీ పోస్టులు మరో 15 వేలు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈ పోస్టులన్నిటితో కలిసి జాబ్ కేలండరు ప్రకటించాలని, మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐదేళ్ల నుంచి ఎటువంటి పోస్టులనూ ప్రభుత్వం భర్తీ చేయలేదని, నిరుద్యోగుల వయోపరిమితి 47 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. పోస్టుల భర్తీకి సంబంధించి ప్రభుత్వంపై శాసనమండలిలో ఇప్పటికే ఒత్తిడి తెచ్చామని, మంత్రులు, అధికారులు, ఎపిపిఎస్‌సి ఛైర్మన్ కలిసి ఒత్తిడి పెంచుతామన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నూర్ మహ్మద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వమూ నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. నలుగురు చేయాల్సిన పనిని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పేరుతో ఒక్కరితో మాత్రమే చేయిస్తోందని తెలిపారు. ఉద్యోగులకు జీతాలు లేవంటూ సలహాదారులకు, ప్రచారానికి కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెడుతోందన్నారు.

పోస్టుల భర్తీ కోసం నిరుద్యోగులంతా పోరాడాలని, దీనికి సిఐటియు అండగా ఉంటుందని చెప్పారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. డిగ్రీ పట్టాలు పట్టుకుని రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఉద్యోగుల వయోపరిమితి వయసు 62 ఏళ్లకు పెంచారని, దీనిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రూప్ ఉద్యోగాలకు నెగిటివ్ మార్కులు తీసేయాలన్నారు. ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఎంపికైన వారికి ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని కోరారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై రాము అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ లెనిన్‌బాబు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్నకుమార్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి గనిరాజు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు దేవేందర్, నిరుద్యోగ జెఎసి నాయకులు ప్రకాష్, భాస్కర్, తెలుగు యువత నాయకులు పులిపాటి రాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ నాయకులు నాగేశ్వరరావు, కృష్ణ, కృష్ణకాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సన్‌రైజర్స్‌కు ఊరట

- వరుసగా మూడు మ్యాచుల్లో ఓటమి తర్వాత
- ఢిల్లీపై తొమ్మిది పరుగుల తేడాతో గెలుపు
- ఆల్‌రౌండ్ ప్రదర్శన చూపిన మిఛెల్ మార్ష్

న్యూఢిల్లీ: సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఊరట లభించింది. వరుసగా మూడు మ్యాచుల్లో ఓటమి తర్వాత అరుణ్‌జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 9పరుగుల తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకుంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 197పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 6వికెట్లు కోల్పోయి 188పరుగులే చేయగల్గింది. తొలుత టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్‌ను అభిషేక్ శర్మ అర్ధసెంచరీతో రాణించినా.. మరో ఓపెనర్ మయాంక్ అగర్వాల్(5) పేలవ ఫామ్ కొనసాగింది. సన్‌రైజర్స్ 21 పరుగుల వద్ద అగర్వాల్ వికెట్‌ను కోల్పోయింది. ఆ తర్వాత త్రిపాఠి(10), కెప్టెన్ మార్‌క్రమ్(8), బ్రూక్(0) నిరాశపరచడంతో సన్‌రైజర్స్ 84పరుగులకే 4వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో అభిషేక్ శర్మ(57) అర్ధసెంచరీకి తోడు క్లాసెన్(53; 27బంతుల్లో 2ఫోర్లు, 4సిక్సర్లు) జట్టును ఆదుకున్నారు. చివర్లో అబ్దుల్ సమద్(28), హొసైన్(16) కూడా బ్యాట్ ఝుళిపించడంతో సన్‌రైజర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 197పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. మిఛెల్ మార్ష్‌కు నాలుగు, ఇషాంత్, అక్షర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. 198 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌ను భువనేశ్వర్ కుమార్ రెండో బంతికే పెవీలియన్‌కు పంపాడు. ఆ తర్వాత మిఛెల్ మార్ష్ 63, ఫిల్ సాల్ట్ 59 పరుగుల చేసి జట్టును ఆదుకున్నారు. రెండో వికెట్‌కు వీరు 112 పరుగులు జతచేశారు. మార్కండే సాల్ట్‌ను ఔట్ చేసి ఈ జోడీని విడదీశాడు. ఆ తర్వాత ఢిల్లీ పరిస్థితి తారుమారైంది. మనీష్(1), రియాన్ పరాగ్(9), సర్ఫరాజ్ ఖాన్(9) నిరాశపరిచారు. దాంతో, హ్యాట్రిక్ విక్టరీ కొట్టాలనుకున్న వార్నర్ సేనకు సొంత మైదానంలో నిరాశే ఎదురైంది. ఆ తర్వాతి ఓవర్లో మనీశ్ పాండే(1)ను క్లాసెన్ స్టంపౌట్ చేశాడు. ఆ వెంటనే ప్రియం గార్గ్(10), సర్ఫరాజ్ ఖాన్(9) డగౌట్‌కు క్యూ కట్టారు. సన్‌రైజర్స్ బౌలర్లలో మయాంక్ మార్కండేకు రెండు, నటరాజన్, భువనేశ్వర్, అభిషేక్ శర్మ, అకిల్ హొసెన్‌లు తలా ఒక వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మిఛెల్ మార్ష్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు..

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి)వార్నర్ (బి)అక్షర్ 67, మయాంక్ అగర్వాల్ (సి)సాల్ట్ (బి)ఇషాంత్ 5, త్రిపాఠి (సి)మనీష్ పాండే (బి)మిఛెల్ మార్ష్ 10, మార్‌క్రమ్ (సి)అక్షర్ (బి)మిఛెల్ మార్ష్ 8, హరీ బ్రూక్ (సి)అక్షర్ (బి)మిఛెల్ మార్ష్ 0, క్లాసెన్ (నాటౌట్) 53, అబ్దుల్ సమద్ (సి)సాల్ట్ (బి)మిఛెల్ మార్ష్ 28, అఖీల్ హొసైన్ (నాటౌట్) 16, అదనం 10. (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 197పరుగులు. **వికెట్ల పతనం:** 1/21, 2/44, 3/83, 4/83, 5/109, 6/162 **బౌలింగ్:** ఇషాంత్ 3-0-31-1, నోర్జే 4-0-44-0, ముఖేష్ కుమార్ 2-0-38-0, మిఛెల్ మార్ష్ 4-1-27-4, కుల్దీప్ యాదవ్ 3-0-27-0, అక్షర్ 4-0-29-1.

ఢిల్లీ క్యాపిటల్స్ ఇన్నింగ్స్: డేవిడ్ వార్నర్ (బి)భువనేశ్వర్ కుమార్ 0, సాల్ట్ (సి అండ్ బి) మార్కండే 59, మిఛెల్ మార్ష్ (సి)మార్‌క్రమ్ (బి)అఖిల్ హొసైన్ 63, మనీష్ పాండే (స్టంప్)క్లాసెన్ (బి)అభిషేక్ శర్మ 1, రియాన్ పరాగ్ (బి)మార్కండే 12, సర్ఫరాజ్ ఖాన్ (బి)నటరాజన్ 9, అక్షర్ పటేల్ (నాటౌట్) 29, రిపల్ పటేల్ (నాటౌట్) 11, అదనం 4. (20ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 188పరుగులు. **వికెట్ల పతనం:** 1/0, 2/122, 3/115, 4/125, 5/140, 6/148 **బౌలింగ్:** భువనేశ్వర్ 4-0-45-1, హొసైన్ 4-0-40-1, నటరాజన్ 4-0-34-1, ఉమ్రన్ 1-0-22-0, మార్కండే 4-0-22-2, అభిషేక్ 3-0-25-1.

ఐపిఎల్‌లో నేడు..

చెన్నై × పంజాబ్
(వేదిక: చెన్నై; రా.3.30గం॥లకు)
ముంబయి × రాజస్తాన్
(వేదిక: ముంబయి, రా.7.30గం॥లకు)

పలువురు ఐఎఎస్‌లు బదిలీ

సిఎస్ పర్యవేక్షణలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌శాఖ

ప్రజాశక్తి – అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పలువురు ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు జిఓ ఆర్‌టి నెంబరు 796ను శనివారం విడుదల చేసింది. మైనారిటీ సంక్షేమశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న జి అనంతరామును బిసి సంక్షేమశాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. వెనకబడిన తరగతుల సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తున్న జి జయలక్ష్మిని సామాజిక సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగా నియమించారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ్‌ను (ఎక్సైజ్, రిజిస్ట్రేషన్లు అండ్ స్టాంపులు) తప్పించి పర్యాటక, సాంస్కృతికశాఖకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు శాఖను తాత్కాలికంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్) పర్యవేక్షించనున్నారు. సిసిఎల్ఎ సెక్రటరీ ఇంతియాజ్‌కు అదనంగా మైనారిటీ సంక్షేమశాఖ ప్రభుత్వ కార్యదర్శి బాధ్యతలు అప్పజెప్పారు. గృహ నిర్మాణశాఖ ఎమ్‌డి లక్ష్మీశాను డైరెక్టరుగా గ్రామ, వార్డు సచివాలయాలశాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. తాత్కాలికంగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న భావనను అదనపు బాధ్యతల నుంచి తొలగించారు.

కర్ణాటక ఎన్నికల తరువాత

పాట్నాలో ప్రతిపక్ష పార్టీల భేటీ

పాట్నా: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తరువాత ప్రతిపక్ష పార్టీల నేతల సమావేశాన్ని పాట్నాలో నిర్వహించనున్నట్లు బీహార్ ముఖ్యమంత్రి, జెడి(యు) నేత నితీష్ కుమార్ శనివారం వెల్లడించారు. ప్రతిపక్షాల ఐక్యతకు సంబంధించిన అంశాలపై లోతుగా చర్చ జరుగుతుందని తాను భావిస్తున్నానని జెడి(యు) నేత తెలిపారు. ఆర్జెడి అగ్ర నేత లల్లూ ప్రసాద్ యాదవ్‌ను ఆయన నివాసంలో కలుసుకున్న అనంతరం నితీష్ మీడియాతో మాట్లాడుతూ ఈ సంగతి తెలియజేశారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష పార్టీల నేతలు నిండా తలమునకలై ఉన్నందున, ఎన్నికల తరువాతే కూర్చోవడం మంచిదని భావించామని అన్నారు. నాడు జయప్రకాష్ నారాయణ తన ఉద్యమాన్ని బీహార్ నుంచే ప్రారంభించారని, ఇప్పుడు బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసేందుకు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టనున్నామని ఆయన తెలిపారు.

ప్రముఖ చరిత్రకారుడు రంజిత్ గుహ కన్నుమూత



న్యూఢిల్లీ : ప్రముఖ చరిత్రకారుడు రంజిత్ గుహ కన్నుమూశారు. ఈ ఏడాది మే నెలకి ఆయనకు వందేళ్లు పూర్తిచేసుకునే వారని మీడియావర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం సాయంత్రం ఆయన అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. పోస్ట్‌కలోనియల్, సబాల్టర్స్ అధ్యయనాలపై ఆయన విశేష కృషి చేశారు. ఎంతోమంది చరిత్రకారులకు శిక్షణనిచ్చేవారు.

చరిత్ర సృష్టించిన చిరాగ్-సాత్విక్

ఫైనల్‌కు చేరిన డబుల్స్ జోడీ

దుబాయ్: ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల డబుల్స్ ఫైనల్లోకి చేరి చిరాగ్ శెట్టి–సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి జోడీ నయా చరిత్ర సృష్టించింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల డబుల్స్ జోడీ గతంలో ఓ పతకం సాధించిన దాఖలాలు లేవు. ఫైనల్‌కు చేరడం ద్వారా భారత డబుల్స్ జోడీకి కనీసం రజిత పతకం దక్కనుంది. ఇక శనివారం జరిగిన సెమీస్‌లో 8వ సీడ్ చిరాగ్‌శెట్టి–సాత్విక్ సాయిరాజ్ జోడీ 21–18, 13–14 పాయింట్లతో ఉన్న దశలో లీ–వాంగ్(చైనీస్ తైపీ) జంట గాయంతో నిష్క్రమించింది. దీంతో భారత డబుల్స్ జోడీ ఫైనల్లోకి దూసుకెళ్లగా.. లీ–వాంగ్ జోడీ టోక్యో ఒలింపిక్స్ ఛాంపియన్స్ కూడాను. 1965 నుంచి జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో భారత పురుషుల డబుల్స్ జోడీ ఫైనల్‌కు చేరడం ఇదే ప్రథమం.

శివాలెత్తిన శంకర్

కోల్‌కతాపై ఏడు వికెట్ల తేడాతో గుజరాత్ గెలుపు

కోల్‌కతా: డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటన్స్ హ్యాట్రిక్ విజయాలతో మళ్లీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది. శనివారం కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్లు నష్టపోయి 179పరుగులు చేయగా.. ఛేదనలో గుజరాత్ జట్టు 17.5ఓవర్లలో కేవలం 3వికెట్లు కోల్పోయి 180పరుగులు చేసి విజయం సాధించింది. గుజరాత్ బ్యాటర్లలో విజయ్ శంకర్ (51 నాటౌట్) అర్ధసెంచరీకి తోడు శుభ్‌మన్ గిల్(49), డేవిడ్ మిల్లర్(32 నాటౌట్) రాణించారు. తొలుత గుజరాత్‌కు శుభారంభం దక్కలేదు. 23 పరుగుల వద్ద ఓపెనర్ వృద్ధిమాన్ సాహా(10) ఔటయ్యాడు. హర్షిత్ రానా కెప్టెన్ హార్దిక్ పాండ్యా(26) ఎల్బీగా వెనక్కి పంపాడు. ఆ తర్వాత విజయ్ శంకర్, డేవిడ్ మిల్లర్ ధనాధన్ ఆడడంతో గుజరాత్ మరో రెండు ఓవర్లు ఉండగానే గెలుపొందింది. తొలుత కోల్‌కతా ఓపెనర్ రహమనుల్లా గుర్బాజ్(81) విధ్వంసక బ్యాటింగ్ చేశాడు. చివర్లో ఆండ్రూ రస్సెల్(34) చెలరేగడంతో కోల్‌కతా 7వికెట్ల నష్టానికి 179 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లోనూ కెప్టెన్ నితీశ్ రానా పేలవ బ్యాటింగ్‌తో నిరాశపరిచాడు. టాస్ ఓడిన కోల్‌కతాను షమీ ఆదిలోనే దెబ్బకొట్టాడు. ఓపెనర్ జగదీశన్(19)ను శార్దూల్ ఠాకూర్(0)ను డకౌట్ చేశాడు. జోష్ లిటిల్ ఒకే ఓవర్లో వెంకటేశ్ అయ్యర్(11), కెప్టెన్ నితీశ్ రానా(4)నె పెవిలియన్ పంపి కోల్‌కతాను దెబ్బకొట్టాడు. షమీకి మూడు, జోష్ లిట్టిల్, నూర్ అహ్మద్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జోషూ లిట్టిల్‌కు లభించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68

అసాధారణ శిక్షణతో IIT, NITలకు గేట్‌వేగా మారాం

విజయవాడ నుండి లోకాన్ని ఏలే ప్రతిభావంతుల్ని దేశానికి అందిస్తున్నాం

రేపటి JEE-ADVANCED లోనూ టాప్ ర్యాంకర్లం మేమే!

ఇది మాకు శ్రీచైతన్య అందించిన ఆత్మ విశ్వాసం

ఆలిండియా ఆల్ కేటగిరీలో టాప్ 10లోపు ర్యాంకులు

Rank	Name	Appl. No.
1 RANK	S VENKAT KOUNDINYA	APPL.No. 230310124339 (GEN)
1 RANK	D. PRATAP SINGH	APPL.No. 230310167803 (DLP) (SC)
2 RANK	K SAINADH SRIMANTH	APPL.No. 230310286801 (EWS)
2 RANK	UDTYAVATH SAI LIKHITH	APPL.No. 230310187628 (ST)
3 RANK	K. CHANDRASHEN NAYAK	APPL. No. 230310421122 (ST)
4 RANK	MALPANI TUSHAR	APPL.No. 230310246220 (EWS)
5 RANK	D P NADHA REDDY	APPL.No. 230310072859 (EWS)
5 RANK	R G ANGEL BAI	APPL.No. 230310545823 (ST)
6 RANK	MAYANK SONI	APPL.No. 230310210909 (DLP) (OBC)
6 RANK	GOWDU CHARISHMA	APPL.No. 230310437865 (ST)
8 RANK	PONGURU BHANU	APPL. No. 230310295181 (PH CAT)
9 RANK	B. R. KUMAR REDDY	APPL. No. 230310385988 (EWS PH)
10 RANK	M AVINASH KUMAR	APPL.No. 230310560186 (OBC)

జేఈఈ-మెయిన్ 2023 ఆలిండియా టాపర్స్‌తో శ్రీచైతన్య అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సుష్మ

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 1000లోపు ర్యాంకులు

Rank	Name	Appl. No.
106 RANK	DOLA SURYA SAI	APPL.No. 230310249300
116 RANK	VAASU KANSAL	APPL.No. 230310349582
117 RANK	D PARDHA SARADHI	APPL.No. 230310568383
120 RANK	SHAIK ASIM SHAREEF	APPL.No. 230310466013
121 RANK	REUBEN LAWRENCE	APPL.No. 230310434265
122 RANK	SANAPALA ANIRUDH	APPL.No. 230310503625
135 RANK	MEDA SADVIK	APPL.No. 230310120504
145 RANK	MARALA SAI PRAGNAAN	APPL.No. 230310280488
151 RANK	VAKA SRI VARSHITHA	APPL.No. 230310345202
159 RANK	S SAKETH MOGILLAPALLI	APPL.No. 230310123250
176 RANK	ARINJAY GANGULY	APPL.No. 230310195296
181 RANK	SEEMALA VARSHA	APPL.No. 230310375353
184 RANK	R HARSHA VARDHAN	APPL.No. 230310594344
191 RANK	D V V ABHINAV TEJA	APPL.No. 230310236479
192 RANK	Y LAVANYA VANI	APPL.No. 230310618722
193 RANK	S AVANEESH SAI	APPL.No. 230310557512
196 RANK	PRATYAKSH JAIN	APPL.No. 230310169243
214 RANK	GINJALA SRIVARDHAN	APPL.No. 230310114144
215 RANK	DASARI SAKETH NAIDU	APPL.No. 230310320238
216 RANK	BASWA DHANUSH SAI	APPL.No. 230310145297
233 RANK	M B SUSHANTH	APPL.No. 230310530682
236 RANK	PARTH AGRAWAL	APPL.No. 230310015980 (DLP)
244 RANK	Y R MANOJ KUMAR REDDY	APPL.No. 230310548456
248 RANK	KAKANI SINDHURA	APPL.No. 230310330266
265 RANK	NADIPALLI SIDDARDHA	APPL.No. 230310276861
281 RANK	NAMAN GOYAL	APPL.No. 230310138245 (DLP)
282 RANK	GUNVEEN GILL	APPL.No. 230310089074
288 RANK	DEVYANSH GUPTA	APPL.No. 230310023795 (DLP)
290 RANK	KUNCHAKURTHY VIVEK	APPL.No. 230310425128
304 RANK	Y V S RAGHU VARDHAN	APPL.No. 230310340878
305 RANK	T NIKHILESH REDDY	APPL.No. 230310419109
310 RANK	T SUBHASH RAM	APPL.No. 230310358653
314 RANK	GAMPA RESHWIK	APPL.No. 230310329753
319 RANK	V SHANVITHA REDDY	APPL.No. 230310118015
320 RANK	N P BRANHAM REDDY	APPL.No. 230310111635
322 RANK	P NAGA SAI PRAJITH	APPL.No. 230310318320
323 RANK	VYSYARAJU SRIKAR NIHAL	APPL.No. 230310285110
360 RANK	EDUBILLI KARTHIK	APPL.No. 230310656012
374 RANK	KANITHI SRI KARTHIK	APPL.No. 230310436477
376 RANK	SAKSHAM VERMA	APPL.No. 230310472031
379 RANK	SHRAVYA KARNA	PPL.No. 230310215011
387 RANK	ATHARVA MOGHE	APPL.No. 230310138778
398 RANK	S JAMEEL UR RAHAMAN	APPL.No. 230310476913
401 RANK	V KRISHNA SAMEER	APPL.No. 230310353383
413 RANK	SARODE PRANEETH	APPL.No. 230310421250
414 RANK	G SREE RAM CHARAN	APPL.No. 230310599423
423 RANK	KOKKILIGADDA MANASWI	APPL.No. 230310117680
435 RANK	K AKSHAY REDDY	APPL.No. 230310666935
440 RANK	PRAKHAR AGRAWAL	APPL.No. 230310372870 (DLP)
448 RANK	V DSATHVIK REDDY	APPL.No. 230310596166
450 RANK	M MAHEDAR REDDY	APPL.No. 230310244936
451 RANK	SUNKI NAGARJUN REDDY	APPL.No. 230310663006
452 RANK	BILLURI SRINIVASU	APPL.No. 230310381816
457 RANK	B ANIRUDH SRIVATSA	APPL.No. 230310313120
474 RANK	S MANISH KUMAR	APPL.No. 230310480668
480 RANK	GOTTIPARTHI ABHIRAM	APPL.No. 230310350712
489 RANK	ADITI SINGH	APPL.No. 230310319658 (DLP)
491 RANK	CH V SAI KOUSHIK	APPL.No. 230310220298
500 RANK	Y H NIHAR CHOWDARY	APPL.No. 230310248271
503 RANK	GANGULA HARI CHARANI	APPL.No. 230310453007
511 RANK	P DHRUV SHIVKANT	APPL.No. 230310101751
514 RANK	V AJAY KUMAR REDDY	APPL.No. 230310146201
523 RANK	S S SRI RAM VARUN	APPL.No. 230310111906
531 RANK	DONDETI SAMHITHA	APPL.No. 230310127416
533 RANK	GUDURU ADARSH	APPL.No. 230310209252
535 RANK	A S HANUMA SAKETH	APPL.No. 230310108409
542 RANK	ETTE HASINI	APPL.No. 230310477145
543 RANK	POPURI ANIRUDH	APPL.No. 230310182635
544 RANK	JAYESH NARAYANAN	APPL.No. 230310136185
546 RANK	P LEKHA YAGNIK	APPL.No. 230310544573
549 RANK	HARSH TAYA	APPL.No. 230310364182
552 RANK	U SAI LIKHITH	APPL.No. 230310187628
553 RANK	C RAKESH KUMAR REDDY	APPL.No. 230310628108
561 RANK	D KISH AN TEJA	APPL.No. 230310352932
568 RANK	S R T SAI ESWAR REDDY	APPL.No. 230310190674
580 RANK	VARALA CHARISHMA	APPL.No. 230310405592
589 RANK	RONGALI MOHIT NAIDU	APPL.No. 230310467863
592 RANK	K CHANDRASHEN NAYAK	APPL.No. 230310421122
602 RANK	GUNTI MURALI KRISHNA	APPL.No. 230310597982
614 RANK	SANIT JETHWANI	APPL.No. 230310200688
626 RANK	SRIVATHSA THOTAKURA	APPL.No. 230310538853
639 RANK	M P KUMAR REDDY	APPL.No. 230310416388
674 RANK	K SNIGDHA REDDY	APPL.No. 230310118751
681 RANK	S S KUMAR REDDY	APPL.No. 230310352201
697 RANK	V RAKESH	APPL.No. 230310276989
709 RANK	R K KARTHIK NAIDU	APPL.No. 230310342028
729 RANK	B SANJANA	APPL.No. 230310401138
735 RANK	N V SANTHOSH	APPL.No. 230310623180
742 RANK	BHAVESH S	APPL.No. 230310312668
749 RANK	M HARIHARA VARMA	APPL.No. 230310463969
750 RANK	A V SUBRAHMANYA MANOJ	APPL.No. 230310200089
772 RANK	SODUM LEKHANA	APPL.No. 230310190036
787 RANK	K P SRI KRISHNADITYA	APPL.No. 230310620530
788 RANK	B N SAI PAVAN KUMAR	APPL.No. 230310337460
797 RANK	C Y SREE NARAYANA	APPL.No. 230310409092
800 RANK	N AASISH VARMA	APPL.No. 230310178392
804 RANK	M SAI MANJUNATH	APPL.No. 230310393472
817 RANK	S RAGHAV VANGALA	APPL.No. 230310125793
818 RANK	R GRACE ANGEL BAI	APPL.No. 230310545823
828 RANK	KOTHA SAI VEEKSHITH	APPL.No. 230310430803
856 RANK	AKSHAY BOBBALA	APPL.No. 230310273949
858 RANK	PRANAY REDDY RAGI	APPL.No. 230310372871
859 RANK	GONA SANJANA	APPL.No. 230310373064
868 RANK	G V SAI PRANEETH	APPL.No. 230310595545
869 RANK	B V S SHARMIL KUMAR	APPL.No. 230310620245
883 RANK	CHALLA KETHAN	APPL.No. 230310448360
902 RANK	KARTHIK KASHYAP K	APPL.No. 230310538607
903 RANK	B V VARDHAN VARMA	APPL.No. 230310212069
904 RANK	ABHINAV KANNEGANTI	APPL.No. 230310103450
908 RANK	P JAGANNADHAM NAIDU	APPL.No. 230310452627
909 RANK	S REDDY BHAVANAM	APPL.No. 230310127328
910 RANK	NAMA SRI SHASHANK	APPL.No. 230310145867
924 RANK	E SAI VISHESH SHARMA	APPL.No. 230310215993
926 RANK	P LOKESWARA REDDY	APPL.No. 230310360709
927 RANK	G MAHENDRA REDDY	APPL.No. 230310622109
932 RANK	E MIHIR DIVYANSH	APPL.No. 230310170913
935 RANK	SATYALA MADHU KIRAN	APPL.No. 230310562639
984 RANK	DESHPANDE SAI PARTHIV	APPL.No. 230310329691
993 RANK	DIVI POTHUKUCHI	APPL.No. 230310175682

Congratulations Students! You Make us proud

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice | Note: The information is as per students feedback

Knowledge Hub
NEET | IIT JEE | FOUNDATION
Sri Chaitanya Educational Institutions | Infinity Learn

NEET LONG TERM-2024

అడ్మిషన్ల కొరకు సంప్రదించండి: 040 660 60606

KNOWLEDGE HUB COACHING CENTERS

TELANGANA: Kukatpally: 9177444352, 9177867087
Dilsukhnagar: 9177444326, 9515111048 | Ameerpet: 9177444350, 9177867084
Himayatnagar: 9177444341, 9177867084 | Kondapur: 9515111428, 9177867453
ANDHRA PEADESH: Vizag: 9177444307, 9515111047

Sri Chaitanya Educational Institutions INDIA

శ్రీచైతన్య విద్యాసంస్థలు

JEE-Main & JEE-Advanced 2024 LONG-TERM
అడ్మిషన్ల కొరకు సంప్రదించండి

VIJAYAWADA
RAMAN BHAVAN -2: 96526 99222, 97040 65666
RAMAN BHAVAN-1 (SANTHA): 97019 11666

HYDERABAD
MADHAPUR - 91777 36808, 91000 54074
DD COLONY - 91775 51685

VISHAKAPATNAM
HOSTEL- 89788 37897
DAY SCHOLAR - 91772 06961